నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శుక్రవారం
26-7-2024
పేజీలు 7



## విశాఖ ఓడరేవుకు 'ఎంవీ హహైన్ నౌక'

### ఈ నౌకలో భారీగా మాంగనీస్ రవాణా



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** విశాఖ పోర్టుకు భారీ నౌక చేరుకుంది. న్యూ కాసిల్ మాక్స్ ల్కెన్ స్థాయి నౌక అయిన 'ఎంవీ హహైన్'ను జనరల్ కార్గో బెర్త్‌లో బెర్తింగ్ చేశారు. ఈ నౌక గాబన్ నుంచి 1,99,900మెట్రిక్ టన్నుల మాంగనీస్‌ను రవాణా చేస్తోంది. భారతీయ పోర్టుకు సింగిల్ నౌక ద్వారా తీసుకు వచ్చిన అతి పెద్ద సరకు ఇదే కావడం విశేషం. ఇందులో 1,24,500 మెట్రిక్ టన్నుల్ని విశాఖ పోర్టులో అన్ లోడ్ చేసింది. ఈ నౌక 300మీటర్ల పొడవు, 50మీటర్ల వెడల్పు ఉండి 18.46 మీటర్ల డ్రాఫ్ట్ కలిగి ఉందని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సరకును ప్రపంచంలోనే మాంగనీస్ ఎగుమతికి పేరొందిన ప్రముఖ మాంగనీస్ ఎగుమతిదారు ఎరామెట్ ఎస్.ఎ.ఫ్రాన్స్ రవాణా చేశారు.

బోత్రా షిప్పింగ్ సర్వీసెస్ సంస్థ ఈ నౌక, సరకు నిర్వహణ ఏజెంట్‌గా సేవలందిస్తోంది. ఈ షిప్‌మెంట్ విశాఖ పోర్టు, బోత్రా షిప్పింగ్ సర్వీసెస్‌కు ఓ మైలురాయిగా నిలుస్తుందని పోర్టు చైర్‌పర్సన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభివర్ణించారు.

# విశాఖలో కిలాడీ నంబర్-1

- చేసిన తప్పులు మరచి, తిరిగి కేసులు
- హయగ్రీవ జగదీశ్వరుడి లీలలు అన్నీ ఇన్నీ కావు



(మల్లవరపు శ్రీనివాసరావు)

తమకు మోసం జరిగిందని బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కడం సహజమే. కానీ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ శాఖల్ని, ప్రజల్ని, ప్రజా ప్రజా ప్రతినిధుల్ని, సంస్థల్ని మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న వ్యక్తులనేమనాలి. వీళ్లందర్నీ మోసం చేసి, ఎప్పుడ్కెనా ఎవరైనా అడ్డం తిరిగితే అవన్నీ మర్చిపోయి తిరిగి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయించం మహా విశాఖ నగరంలో ఒక్కరికే చెల్లింది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నేతల్ని ప్రసన్నం చేసుకుని తన పనుల్ని సాగించుకునే అతగాడిపై సాక్ష్యాత్తూ సీఐడీయే కేసులు నమోదు చేసింది. ఆయనపై నమోద్కెన కేసుల సంఖ్య చూస్తే నోరెళ్లబెట్టాల్సిందే. ఆ కేసులతో మిగతా 2లో

## విద్య తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### -చదువుతోపాటు క్రీడలు ఆరోగ్యము ముఖ్యమే -జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ స్పష్టీకరణ



**పార్వతీపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణ చిత్తశుద్ధి తో పాటు సమయపాలన విద్యార్థి దశకు అత్యంత అవసరం అని వాటిని పాటించడం ద్వారా కష్టంగా కాకుండా ఇష్టంతో చదువును కొనసాగిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఎంచుకున్న లక్ష్యాలను సాధించడం కష్టతరం కాదని కాకపోతే ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా పయనించేలా అభ్యసనం చేయించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం శిక్ష సప్త విద్యా వారోత్సవాల్లో భాగంగా పార్వతీపురం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆయన పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మమేకమై విద్యార్థుల స్థితిగతులు వారి నైపుణ్యాలు రికార్డుల , తరగతుల నిర్వహణ తదితర అంశాలపై క్షుణ్ణంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు విద్యార్థిగా అవతారమెత్తిన కలెక్టర్ ఉపాధ్యాయులు బోధించే అంశాలపై పరిశీలన జరిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఏ ఒక్కరు లక్ష్యాలను సాధించడంలో వెనుకబడి ఉండరని కాకపోతే దృఢ సంకల్పం చిత్తశుద్ధి విజయానికి మొదటి మెట్లు అవుతాయని ఆ దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేసి ఉపాధ్యాయులు చెప్పిన హితబోధలను వంట పట్టించుకుని భావితరాలకు మంచి భవిష్యత్తును పొందేలా సాగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యతోపాటు ఆరోగ్యము క్రీడా సంస్కృతిక వ్యవహారాల్లో కూడా మెరుగైన ప్రమాణాలు కలిగి ఉండేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని అప్పుడే అన్ని విభాగాల్లో వారికి ఆసక్తి పెరిగి నైపుణ్యాలను ప్రదర్శిస్తారని విద్యార్థి దశ నుండే వారిలో ఒక నమ్మకాన్ని సంకల్పాలని కలిగే విధంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు. బడి తోటలు నిర్వహించాలి.. విద్యాశాఖ అధికారులతో కలెక్టర్. బోధనా ప్రమాణాలతో పాటు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి మిగతా 2లో

## భారత జవాన్లంటే గౌరవం

### -కార్గిల్ యుద్ధం తర్వాత వారి స్థాయి ప్రపంచానికి తెలిసింది -ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో కార్గిల్ విజయోత్సవ ర్యాలీలో గండి బాబ్జి




**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** కార్గిల్ యుద్ధం తర్వాత భారత జవాన్ల స్థాయి ఏంటో ప్రపంచానికి తెలిసిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ అన్నారు. గురువారం సాయంత్రం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్గిల్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా విశాఖ జిల్లా బీచ్ రోడ్డులో అమరవీరుల స్థూపం వద్ద ఎన్డీఏ కూటమి బిజెపి తెలుగుదేశం జనసేన ఏబీవీపీ నాయకులు కార్గిల్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి మాట్లాడుతూ 1999వ సంవత్సరంలో కార్గిల్ లో పాకిస్తాన్ దుశ్చర్యలకు పాల్పడిన సందర్భంలో జరిగిన యుద్ధంలో 527 మంది భారత సైనికులు అమరులై యుద్ధాన్ని గెలిపించడం జరిగిందన్నారు. ఆ సంఘటన జరిగిన మిగతా 2లో

## వీఎంఆర్‌డీఏ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### క్షేత్రస్థాయిలో పరిశీలించిన మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** వీఎంఆర్‌డీఏ భవనానికి ఎదురుగా నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ అన్నారు. గురువారం వీఎంఆర్‌డీఏ అధికారులతో కలసి నూతన నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు అనుమానాలను లేవనెత్తి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో జాయింట్ కమిషనర్ రవీంద్ర, కార్యదర్శి కీర్తి, ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, వీఎంఆర్‌డీఏ ప్రతినిధులు, గుత్తేదారు ప్రతినిధి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయపు సమావేశ మందిరంలో వీఎంఆర్‌డీఏ సిబ్బందితో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొని సంస్థ విధి, విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జాయింట్ డైరెక్టర్ శిల్పా, ప్రణాళికాధికారులు సత్యన్నారాయణమూర్తి, చైతన్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు పరిష్కారం చూపిన గ్రామ సందర్శన

### -పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ఆరా
### -గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితిపై సంతృప్తి
### -బొండపల్లిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**విజయనగరం బ్యూరో, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రతి గురువారం నిర్వహిస్తున్న గ్రామ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గురువారం బొండపల్లి మండలం ముద్దూరులో పర్యటించారు. గ్రామంలోని పలు వీధులు సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంపై మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్ పర్యటనతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం లభించింది. గ్రామంలోని రెల్లిపేటలో తమకు కొళాయిల ద్వారా తాగునీటి సరఫరా కావడం లేదని ఆ ప్రాంత మహిళలు కలెక్టర్ కు విన్నవించడంతో ఆ సమస్యపై కలెక్టర్ గ్రామీణ నీటిసరఫరా అధికారులతో ఆరా తీశారు. గ్రామంలోని కొందరు తాగునీటి పైప్‌లైన్లకు మోటార్లు బిగించి నీటిని అక్రమంగా మళ్లిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై వెంటనే చర్య తీసుకొని అక్రమంగా మోటార్లతో నీటిని తోడేస్తున్నవారిపై కేసులు నమోదు చేయడంతోపాటు శుక్రవారం సాయంత్రంలోగా రెల్లిపేట ప్రజలకు కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేసి తనకు రిపోర్టు చేయాలని గ్రామీణ నీటిసరఫరా అదికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రైవేటు భవనంలో కొనసాగుతుండటంపై ప్రశ్నించారు. వెల్‌నెస్ సెంటర్ భవనాన్ని మంజూరు చేశారని, నిర్మాణం అసంపూర్తిగా వున్నట్టు వైద్యాధికారి వివరించారు. దీనిపై కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌తో ఆరా తీశారు. వచ్చే ఆగష్టు 10వ తేదీలోగా భవన నిర్మాణాన్ని పూర్తిచేసి అప్పగించాలని స్పష్టంచేశారు. ఆరోగ్యకేంద్రం పనితీరుపై కలెక్టర్ తనిఖీ చేశారు. ఓ.పి. తనిఖీలు, వయోవృద్ధులకు, బి.పి., మధుమేహ వ్యాధిగ్రస్తులకు నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, మందుల లభ్యత తదితర అంశాలపై తెలుసుకున్నారు. ఆరోగ్యకేంద్రం పరిధిలో రెండు క్షయ వ్యాధి కేసులు నమోదైనట్లు సిబ్బంది వివరించగా అందుకు కారణాలు, వారికి అందిస్తున్న చికిత్స గురించి తెలుసుకున్నారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు తరగతి గదులను సందర్శించారు. ఐదో తరగతి విద్యార్థులతో సంభాషించి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకొనే ప్రయత్నం చేశారు. పలువురు విద్యార్థులతో ఆంగ్ల పాఠ్యాంశాలను చదివించారు. వారికి ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్లు అందజేసిందీ లేనిదీ ఆరా తీశారు. యూనిఫాంలు ఇవ్వలేదని ఉపాధ్యాయులు తెలుపగా ఎందుకు ఇవ్వలేదని కలెక్టర్ ప్రశ్నించారు. పలువురు విద్యార్థులు షూలు వేసుకోకుండా పాఠశాలకు రావడాన్ని గమనించి వారికి షూలు వేసుకొనే విధంగా అలవాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. తరగతిలోని పలువురు బాలికలు ఉత్సాహంగా లేరని పేర్కొంటూ అటువంటి వారిని ముందు బెంచీల్లో కూర్చోబెడుతూ మిగతా 2లో

## డీసీసీబీ రుణాల రికవరీ పెంచాలి

### -గతేడాది రూ. 1.60 కోట్ల ఆదాయం -రైతు వ్యాపార కేంద్రాలకు రుణాలు -బ్యాంకు మహ జన సభలో జేసీ మయూర్ అశోక్



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** రుణాలు తీసుకున్న వారి నుంచి రికవరీలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. విశాఖపట్నం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు 60వ మహాజన సభ గురువారం మర్రిపాలెంలోని ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సభకు బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి హోదాలో హాజరై మాట్లాడుతూ రైతులకు పంట రుణాలే కాకుండా ఎరువులు...పురుగు మందులు...జన ఔషధి...పెట్రోల్ బంకులు పెట్టుకునేందుకు అవసరమైన రైతులను గుర్తించి వారికి కూడా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకు నుంచి రుణాలు పొందిన రైతుల నుంచి రికవరీ చేసేందుకు ఎలాంటి మొహమాటం లేకుండా ప్రయత్నించాల్సిందేనని చెప్పారు. 85 శాతం రికవరీ చేస్తున్నారని ప్రస్తుత అవసరాలకు అదేమాత్రం సరిపోదని, కనీసం 95 శాతానికి తగ్గకుండా రికవరీ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. త్వరలోనే రికవరీ ఏక్షన్ ప్లాన్ రూపొందించి తనకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఏసీఎస్ కంప్యూటరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నబార్డు నిధులతో అనకాపల్లి వద్ద నిర్మించిన మిగతా 2లో

### భౌగోళిక వారసత్వ సంపద..

## ఎర్రమట్టి దిబ్బల్ని పరిరక్షించుకోవాలి!

### - పర్యావరణ ఉద్యమకారులు, వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ -పర్యావరణ ప్రేమికులతో కలిసి విశాఖలోని పలు ప్రాంతాల సందర్శన



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడిన భౌగోళిక వారసత్వ సంపద అయిన ఎర్రమట్టి దిబ్బల్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంటుందని పర్యావరణ ఉద్యమకారులు, వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన ముడసర్లోవ జలాశయం, డంపింగ్ యార్డులు, హార్స్ క్లబ్ ప్రాంతాల్ని సందర్శించిన అనంతరం భీమిలిలోని ఎర్రమట్టి దిబ్బల ప్రాంతంలో పర్యటించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎర్రమట్టి దిబ్బల విధ్వంసాన్ని ఆయనకు పర్యావరణ వేత్త బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తదితరులు వివరించారు. అనంతరం రాజేంద్ర సింగ్ మీడియాతో మాట్లాడుతూ ఎర్రమట్టి దిబ్బలు పర్యావరణ సహజ సంపద అని వాఖ్యానించారు. విశాఖ మెగా సిటీకి నాలుగు వైపులా ఉన్న చారిత్రక సంపదతో దేశంలోనే ప్రాముఖ్యత సంతరించుకుందని కొనియాడారు. అటువంటి ఎర్రమట్టి దిబ్బల్ని విధ్వంసం చేయడం దారుణమని, ఈ విషయం తననెంతగానో బాధించిందన్నారు. ఎర్రమట్టి దిబ్బలపై భూగర్భ మిగతా 2లో

## ఆదర్శం అటకెక్కింది.. ప్రతిభకు పాతరేశారు

### -ఖాళీలు లేకుండానే పోటీ పరీక్ష నిర్వహణ
### -మెరిట్ జాబితా పై జాప్యం మెందుకో
### -7,8,9, ఇంటర్ మిగులు సీట్లు పై కిరి కిరీ
### -విచారణకు మొహం చాటేసిన అధికారులు -ఆరోపణలపై విద్యాశాఖా మంత్రి కి పిర్యాదు




2 లో

## పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏం జరుగుతుందో?




2 లో

### -సిబ్బంది తీరుపై రోగుల ఆందోళన
### -రోజుకి 200 నుండి 300 టిటి ఇంజక్షన్ చేస్తున్నామంటున్న సిబ్బంది
### -ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది లో మార్పు తేవాలంటున్న ప్రజలు

## విలీన గ్రామాల్లో మంచి నీటి సరఫరాకు రూ.106 కోట్లు

### -మిర్తి బట్టి ఆధునీకరణకు రూ.40 కోట్లతో రీటెండర్లు -రూ. 30 కోట్లతో సీవేజ్ ప్లాంట్ పూర్తికి ప్రణాళికలు -శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ సమీక్షలో ప్రత్యేక అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరాభివృద్ధికి సాధ్యమైనన్ని ప్రణాళికలు సిద్ధం చేసి, ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో రూ.106 కోట్లతో మంచి నీటి సరఫరా పనులను ప్రతిపాదించామని వీటికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని, మొదటి దశలో పాత్రునివలస, పెద్దపాడు గ్రామాలలో మిగతా 2లో

## సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాల సంస్థ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్ సెంటర్ ను జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా మిగతా 2లో

**విలేకరులు కావలెను**

బడుగు, బలహీన వర్గాల ఐక్యతాగళాన్ని 'కలం'తో వినిపిస్తూ..
సంచలన దినపత్రికగా వెలుగొందుతున్న
నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు విలేకరులు కావలెను.
ఉమ్మడి విశాఖ జిల్లాలో ఖాళీగా వున్న మండలాల్లో పనిచేసేందుకు
ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను.

ఖాళీగా వున్న మండలాలు ఇవి...
గాజువాక, ములగాడ, పెదగంట్యాడ, అగనంపూడి,
లంకెలపాలెం, అచ్యుతాపురం, నక్కపల్లి, ఎస్ రాయవరం,
మాకవరపాలెం, కొయ్యూరు, నాతవరం, చింతపల్లి
ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్రదించాల్సిన నెంబర్లు:
7207720737, 9848948104,
9542217309, 9849033346,

సూర్య
డోర్ నెం. 50-109-4, ఈనాడు పాత కార్యాలయం గేటు ఎదుట రోడ్డు
సీతమ్మధార, విశాఖపట్నం- 530013

# పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏం జరుగుతుందో?

**అనకాపల్లి ప్రతినిధి, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సదుపాయాలు ఉన్న సిబ్బంది తీరుతో రోగులు అవస్థలు పడుతున్నారని తరచు ఈ ఆరోగ్య కేంద్రంపై అధికారులకు ఫిర్యాదులు వెళుతూనే ఉన్నాయి. జిల్లాలో అత్యంత మెరుగైన సదుపాయాలు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరవాడలో ఉన్న కేంద్రం ఒకటి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరు కావడం తమకు ఇష్టం అయితేనే పనులు చేయడం వంటివి చేస్తూ ఉండడంతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు డాక్టర్లను నియమించి ఒకరు ఆసుపత్రిలోనూ ఒకరు బయట ప్రాంతాలలోనూ పర్యటించే విధంగా చర్యలు చేపట్టగా ఇక్కడ నియమించిన ఇద్దరు డాక్టర్లు విధులకు హాజరవుతున్న ఆసుపత్రిలో మాత్రం రోగులు వైద్య చికిత్సల కోసం పలు అవస్థలు పడుతున్నారు. పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీటీ ఇంజక్షన్ కొరకు పలువురు రోగులు వస్తూ ఉంటారని ఇటీవల కాలంలో టీటీ ఇంజక్షన్ల కొరత ఏర్పడడంతో బయట షాపుల నుండి కొనుగోలు చేసి తీసుకు వస్తేనే తాము చేస్తామని అంటూ సిబ్బంది అంటున్నారని పలువురు రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రుల్లో తగినన్ని మందులు ఉన్నా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోగులకు అందకుండా పోతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి .అయితే ఈ ఆరోపణలపై ఆసుపత్రి డాక్టర్లు హారిక, కరిష్మాలు ను వివరణ కోరగా తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజుకు 200 నుండి 300 టీటీ ఇంజక్షన్లను రోజూ చేస్తూ ఉంటామని ఇటీవల కాలంలో స్టాక్ కొరతతో తామే బయట కొనుగోలు చేసి ఆసుపత్రికి వచ్చిన వారికి ,అవసరమైన మేరకు టిటి ఇంజక్షన్లు అందించమని అన్నారు. ఆసుపత్రిలో టీటీ ఇంజక్షన్ల కొరత కారణంగా తాము ప్రత్యేకంగా విశాఖపట్నం సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ లెటర్ రాసి పెద్ద ఎత్తున టీటీ ఇంజక్షన్లను గురువారం నాడు ఆసుపత్రికి తీసుకువచ్చామని అన్నారు. ఇకపై ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవసరమైన టి.టి ఇంజక్షన్ల కొరత లేకుండా చూస్తామని అన్నారు ఆసుపత్రిలో సకాలంలో సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా చర్యలు చేపడతామని అంటూ సిబ్బంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధి నిర్వహణలో ఉండే విధంగా చూస్తామని అంటూ విధులు పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలకు వెనకాడబోమని అన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు ఉన్నాయని తెలిపారు.

# ఆదర్శం అటకెక్కింది.. ప్రతిభకు పాతరేశారు

**మెరకముడిదాం, జూలై 25, మేజర్‌న్యూస్:** గర్భాం మోడల్ స్కూల్ లో రోజు,రోజుకు జరుగుతున్న పరిణామాలు,చూస్తుంటే రాజకీయ పెత్తనం విద్యా వ్యవస్థను ఎంత గా శాసిస్తుందో ఇట్టే అర్థమౌతోంది.ఇటీవల కాలంలో "మేజర్ సూర్య దినపత్రిక" మోడల్ స్కూల్ లో సీట్లు పంపిణీలో జరిగిన,జరుగుతున్న పరిణామాలపై పూర్తి ఆధారాలుతో పలు వార్తా కథనాలు ను ప్రచురించింది."మోడల్ స్కూల్ లో సీట్లుకు బలే గిరాకీ" " మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్వకానికి నష్టపోయి కన్నీటి పర్యంతం అయిన ఓ తండ్రి" వంటి వార్తలు ప్రచురితం అయ్యాయి.వీటిపై జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా డిప్యూటీ విద్యశాఖా అధికారి స్పందించి విచారణ చేపడతామని తెలిపియున్నారు కూడా. ఏమి జరిగిందో ఏమో తెలియదు గానీ,విచారణ చేసి చర్యలు తీసుకోవలసిన జిల్లా అధికారులు విచారణ చేయకుండా మొహం చాటేస్తున్నారు.అందువలన గత్యంతరం లేని పరిస్థితుల్లో భాదితులు తరపున స్థానిక ఎమ్మెల్యే కిమిడి.కళా వెంకటరావు గారికి,రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా.లోకేష్ గారికి మోడల్ స్కూల్ లో పరిణామాలుపై పిర్యాదు చేయుటకు కొందరు సమాయత్తం అవుతున్నారు. 7,8,9 ఇంటర్ మీడియట్ మిగులు సీట్లులోనూ అదే పరిస్థితి. వీటిపై ఆధారాలతో కూడిన ఎన్ని విమర్శలు వచ్చినా, ఐ డోంట్ కేర్ అన్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఇంత వరకూ మెరిట్ జాబితా పెట్టక పోవడం పై కూడా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 7,8,9 తరగతులకు తరగతి కి 50 మంది చొప్పున సుమారు150 మంది విద్యార్థులు పోటీ పరీక్ష రాసారు. ఇందులో కూడా నిభందనలుకుకు విరుద్ధంగా అడ్మిషన్ లు జరుగుతున్నాయనే ఆధారాలతో కూడిన ఆరోపణలు ఉన్నాయి. సీట్లు ఖాళీ లేకుండానే పరీక్షలు నిర్వహించడం ఒక తప్పయితే, దాని మూలంగా విద్యార్థులు పెద్ద మొత్తంలో డబ్బులు నష్టపోయారు.7 వతరగతిలో ఒక్క సీటు కూడా ఖాళీ లేదని చెబుతున్నారు. 8,9 లో చెరో మూడు సీట్లు ఖాళీ అయినట్లు తెలుస్తోంది.తీరా చూస్తే ఆ,రెండో, మూడో ఖాళీ అయిన ఆ సీట్లును కూడా రాజకీయ నాయకులు తన్నుకు పోతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత 7,8,9 మెరిట్ విద్యార్థుల జాబితా మేజరు న్యూస్ కి చేరింది.అయితే తాము అనుకున్న వారికి సీట్లు ఇప్పించు కొనేందుకు ఈ మెరిట్ జాబితా ను మార్ఫింగ్ చేసినట్లు విశ్వశనీయ సమాచారం తెలుస్తుంది.ఈ పాఠశాలలో చదువు కొంటే తమ పిల్లలు భవిష్యత్తు బంగారు బాటలో నడుస్తుందని ఆశించిన తల్లిదండ్రులకు ఇక్కడ విద్య "మిధ్య"లాగే మిగిలి పోతుందని చెప్పక తప్పదు.విద్యార్థుల మెరిట్ ప్రాతిపదికన సీట్లు భర్తీ జరుగుతున్నా,అందులో కొన్ని సీట్లు మిగిలించి మరీ మెరిట్ లేకుండానే రాజకీయ నాయికులు కు పోతున్నాయి. పేద విద్యార్థులకు,బలహీన వర్గాల పిల్లలు ఇక్కడ చదువు కు దూరమవుతున్నారు. ఈ స్కూలు లో జరుగుతున్న విషయాలపై పూర్తి ఆధారాలతో "మేజర్ సూర్య" లో కథనాలు ప్రచురించడం జరిగింది. ఈ కథనాలపై జిల్లా విద్యాశాఖ అధికారి, డిప్యూటీ,డి.ఈ ఓ స్పందించారు. విచారణ చేపడతామని తెలిపియున్నారు. అయినా,ఏ శక్తి వారిని ప్రభావితం చేసిందో లేదా తీరిక లేకనో ఇంతవరకూ ఎలాంటి విచారణ జరపలేదు.దీనిని అలుసుగా తీసుకొని యధేచ్ఛగా మోడల్ స్కూల్ లో జరగవలసిన పనులు జరిగిపోతూనే ఉన్నాయి.రాజకీయ పెత్తనం తో సొంత మండలం లో కన్నా పక్క మండలాలు వారికి కూడా సీట్లు కట్టబెట్టి తమ "స్వామి భక్తిని" చాటుకుంటున్నారు.ఇందుకు ఉదాహరణ గా ఇటీవల ఒక దళిత విద్యార్థిని ని తన తండ్రి సీటు కోసం తీసుకు వెళ్ళారు. మోడల్ స్కూల్ లో సీటు దక్కలేదు. నిరాశతో ఆ తండ్రి వెళ్ళిపోయాడు.ఈ విద్యార్థిని తల్లి స్లీపర్ ఉద్యోగం చేస్తూ తన కుమార్తెను చదివించు కొంటుంది.గత్యంతరం లేక నాలుగు మండలాలు దాటి తన కుమార్తెను నెల్లిమర్లలో ఆ తల్లి,దండ్రులు జాయిన్ చేసుకున్నారు.ఇక్కడ నాయకులు చెబితే పక్క మండలాలకు కూడా సీట్లు ఇచ్చేస్తారు.

కానీ సొంత మండలం విద్యార్థికి సీటు ఇవ్వరు. ఇప్పుడు ఆ దళిత విద్యార్థిన పరిస్థితి చూస్తుంటే, హృదయ విదారకరంగా వుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ మోడల్ స్కూల్ లో చాలా జరుగుతున్నట్లు తల్లి దండ్రులు కు అపోహలున్నాయి. ఎవరూ సాహసం చేసి చెప్ప లేక పోతున్నారు. వీటన్నిటి పై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి, ఇప్పటికైనా విచారణ చేపడతారని పలువురు కోరుకుంటున్నారు.

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వివరణ:**

గర్భాం మోడల్ స్కూల్ లో జరుగుతున్న పరిణామాల పై ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా నా పైనా, మోడల్ స్కూల్ పై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని తెలిపారు.

# విద్య తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల్లో రక్తహీనత లేకుండా ఉపాధ్యాయులు దృష్టి సారించి అవసరం మేరకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అన్నారు. గురువారం ఉదయం తన సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో జిల్లా విద్యాశాఖ అధికారిని జి పగడాలమ్మ సమక్షంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ ద్వారా అన్ని పాఠశాలల్లో ఆకుకూరలతో పాటు విటమిన్ పోషకాలు కలిగి ఉన్న కాయగూరలు పండించుకునే విధంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తే మధ్యాహ్న భోజనం పథకానికి శ్రేష్టమైన కాయగూరలతో వారి ఆరోగ్యం మరింత సంపూర్ణత చెందుతుందని ఆ దిశగా అలవాటు చేయాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని కాచి చల్లార్చిన నీరును తాగటానికి అందుబాటులో ఉంచడంతోపాటు బాత్రూంలలో రన్నింగ్ వాటర్ సిస్టం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని మధ్యాహ్న భోజనం పథకం పటిష్టంగా అమలయ్యేలా హెచ్ఎంలు నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవాటు చేసి క్లాస్ టీచర్ విద్యార్థుల నోటి పుస్తకాలను ప్రతిరోజు పరిశీలించి పరిస్థితిని అంచనా వేసి తగు సూచనలు చేసే విధంగా ముందుకు పోవాలని అన్నారు చదువుతోపాటు క్రీడలు పై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు ఆసక్తి ఉన్న క్రీడలను ఎంపిక చేసుకొని అలవాటు చేసి శారీరక దారుఢ్యానికి కారణం కావాలని తెలిపారు. సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారత జవాన్లంటే గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఈరోజు బీచ్ రోడ్డులో ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అమరులైన వీరుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అమరవీరుల ఆత్మ కు శాంతి కలగాలని కాగడా ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ విజయాన్ని అందించిన భారత జవానులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అమరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్వతీపురం జిల్లా ఇన్చార్జి ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేవైఎం జాతీయ కార్య వర్గ సభ్యులు ఉప్పిలి వంశీ యాదవ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, పొలిమేర శ్రీనివాసరావు, శ్రీరంగం దానేష్, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ సాయి సుదర్శన్ పాల్గొన్నారు

## భౌగోళిక వారసత్వ సంపద..

# ఎర్రమట్టి దిబ్బల్ని పరిరక్షించుకోవాలి!

(మొదటి పేజీ తరువాయి)

నిపుణులు అనేక పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎర్రమట్టి దిబ్బల్లోకి సముద్రపు నీరు చొరబడకుండా వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ఎప్పుడో చెప్పా**

ముడసర్లోవ జలాశయం కలుషితమైపోతోందని, ఇదే విషయాన్ని రాష్ట్ర పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కూడా గతంలోనే చెప్పారని రాజేంద్ర సింగ్ తెలిపారు. కాలుష్య నివారణలో భాగంగా ఇక్కడి డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలన్నారు. 8ఏళ్ల క్రితం తాను విశాఖ వచ్చినప్పుడు కూడా ఇదే అంశాన్ని చెప్పానన్నారు.

ఈ డంపింగ్ యార్డ్ వల్ల ముడసర్లోవలోని నీరు రసాయనాలమయం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ చేపడుతున్న నిర్మాణాలు వల్లే ఆరిలోవ ప్రాంత ప్రజలకు నీటి సమస్య వచ్చిందన్నారు. గత పాలకులు సహజ నీటి వనరుల్ని నాశనం చేశారని, వాటిని రక్షించుకోవాలని కోరారు. రాజేంద్ర సింగ్ వెంట జనసేన పార్టీ పర్యావరణ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ (సత్య), జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్‌తో పాటు 100 దేస్ క్లైమేట్ సంస్థ ప్రతినిధి జనపరెడ్డి రత్నం, ఆచార్య రాజా రెడ్డి తదితరులున్నారు.

# సమస్యలకు పరిష్కారం చూపిన గ్రామ సందర్శన

(మొదటి పేజీ తరువాయి)

వారిని నిత్యం గమనిస్తూ వుండాలని చెప్పారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి వాటిని పరిశుభ్రంగా వుంచడంపై సంతృప్తి వ్యక్తంచేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి ఆహార పదార్థాల రుచిని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో ముచ్చటించారు. వారికి గుడ్డు అందుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో కొందరు పిల్లలు తక్కువ బరువుతో వున్నారని, అందరూ ఆరోగ్యంగా వయస్సుకు తగిన బరువు వుండాలని, దీనిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంచేశారు. గ్రామంలోని కుటుంబాలకు తగినట్టుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు లేరని తెలుస్తోందని, ఇందుకు కారణాలు తెలుసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో 390 కుటుంబాలు వుండగా ఇందులో కేవలం 11 మంది పిల్లలు మాత్రమే అంగన్‌వాడీలో వుండటంపై ఇంటింటికీ వెళ్లి గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లలపై సర్వే చేయాలని ఐ.సి.డి.ఎస్., వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఒక మొక్కను కలెక్టర్ నాటారు. గ్రామంలోని యువతతో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడారు. వారు భవిష్యత్ లో ఏ కోర్సులు చదవాలనుకుంటున్నారు, ఏ వృత్తుల్లో చేరాలనుకుంటున్నారనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి యువతీ యువకునికి జీవితంలో ఒక లక్ష్యం వుండాలని చెప్పారు. గ్రామంలో ఇంటర్ ఆపై విద్యార్హతలు కలిగి ఖాళీగా వుంటున్న యువత ఎంతమంది వున్నారనే అంశంపై ఇంటింటి సర్వే చేసి నివేదించాలని ఎంపిడిఓ, నోడల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్‌కు ఒక వ్యక్తి తన ఇంటికి సంబంధించిన ఇంటిపన్ను చెల్లిస్తే నిరాకరిస్తున్నట్టు ఫిర్యాదు చేయగా పంచాయతీ కార్యదర్శి వద్దకు వెళ్లి పరిష్కరించుకోవాలని సూచిస్తూ ఆ సమస్య పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఉపాధిహామీ పనులపై గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదులు చేయగా దీనిపై విచారణ చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్తులపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. అన్ని రోడ్లు పరిశుభ్రంగా, కాల్వల్లో పూడికలు తీసి వుండటం పై గ్రామ పంచాయతీ సిబ్బందిని అభినందించారు. గ్రామ సందర్శన కార్యక్రమంలో నోడల్ అధికారి, భూగర్భ జలశాఖ డి.డి. దుర్గాప్రసాద్, ఎంపిడిఓ, తహశీల్దార్, మండల స్థాయి అధికారులు, గ్రామంలోని పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో గ్రామ సందర్శన గ్రామాలు, పట్టణాల్లో నివసిస్తున్న ప్రజల సామాజిక, వ్యక్తిగత సమస్యలు తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన గ్రామ సందర్శన కార్యక్రమం లక్ష్యం దిశగా ముందుకు సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా యీ కార్యక్రమం ప్రారంభించిన తర్వాత రెండో గురువారం అధికారుల బృందాలు మండలంలోని ఒక గ్రామాన్ని, మునిసి పల్ ప్రాంతాల్లో ఒక వార్డును సందర్శించి ఆయా గ్రామాలు, వార్డుల్లో సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేశాయి. మండల, పట్టణ నోడల్ అధికారి నేతృత్వంలో తహశీల్దార్, ఎంపిడిఓ, వ్యవసాయ, గ్రామీణ నీటిసరఫరా, ఇంజనీరింగ్, వైద్యాధికారులు యీ కార్యక్రమంలో పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో మండల స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలకు పరిష్కారం లభిస్తోంది.

# సిటీ ఆపరేషన్స్ సెంటర్‌ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి)

ఏ ఏ సేవలు నిర్వహిస్తున్నారని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా నగరంలో 500 సీసీ కెమెరాలు 83 జంక్షన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 84 పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్స్, 50 స్మార్ట్ పోల్స్, 85 అత్యవసర కాల్ బాక్సులు, 10 వి.ఎమ్.డి బోర్డుల ద్వారా సేవలు కల్పిస్తూ జరుగుతుందని, సిటీ ఆపరేషన్ సెంటర్ ఎల్ టి, ఫ్లూయింటిగ్రిడ్ నిర్వహణ లో కార్యకలాపాలను 24 గంటలు పర్యవేక్షించడం జరుగుచున్నదని పర్యవేక్షక ఇంజనీర్ కమిషనర్‌కు వివరించారు. అనంతరం కమిషనర్ సిటీ ఆపరేషన్స్ సెంటర్ ఉద్యోగుల వివరాలు, వారి విధులతోపాటు ప్రతిరోజు ప్రజల నుండి ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి, వాటి పరిష్కరణ పై ప్రజల అభిప్రాయాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు అందిస్తున్న సమాచార వివరాలు, పలు జంక్షన్ లలో సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీయగా..

వాటిని వివరిస్తూ, నగరంలో వీధి దీపాల నిర్వహణ, కంపాక్టర్, క్లాప్ వాహనాలు కు జిపిఎస్ అనుసంధానం, ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ టోల్ ఫ్రీ నంబర్, వాట్సాప్ నంబర్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ పై నిత్య పరిశీలన మొదలైనవి సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా నిర్వహించడం జరుగుతున్నదని ఫ్లుయింటిగ్రిడ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, ఆపరేషన్స్ మేనేజర్ సమీరా వివరించగా వాటిని సి.ఓ.సి స్క్రీన్ పై కమిషనర్ తిలకించారు. ప్రజలతో సిటీ ఆపరేషన్స్ సెంటర్ సిబ్బంది గౌరవప్రదంగా మాట్లాడాలని, వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని, టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అధికారులకు చేరవేసి వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సి.ఓ.సి సెంటర్ సిబ్బందిని ఆదేశించారు. సి.ఓ.సి ద్వారా అన్ని సర్వీసులు పూర్తిస్థాయిలో నిర్వహణ జరిగేటట్లు పర్యవేక్షించాలని పర్యవేక్షక ఇంజనీర్ ను కమిషనర్ ఆదేశించారు. తదుపరి సందర్శనలో అన్ని సర్వీస్ లను మరొకసారి సమీక్షిస్తానని కమిషనర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీరు సుబ్బారావు స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కిలాడీ నంబర్-1

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు వ్యవస్థనే వెక్కిరిస్తున్నాడు. ప్రభుత్వానికే సవాల్ విసురుతున్నారు. చట్టంలోని లొసుగుల్ని ఆసరాగా చేసుకుని చట్టంతోనే చెలగాటమాడుతున్న హయగ్రీవ ఇన్‌ఫ్రాటెక్ ప్రాజెక్ట్స్ అధినేత జగదీశ్వరుడు పేరు చెబితేనే జనం బెంబేలెత్తిపోతున్నారు. మరి ఆయన పట్ల పోలీసులు, ప్రభుత్వ వ్యవస్థలు ఎందుకు మౌనం వహిస్తున్నాయో ఆ పెద్దలకే ఎరుక.

**ఏదీ అనాథ్రమం?**

విశాఖలో అనాథ వృద్ధులకు ఆశ్రమం కట్టిస్తానని అప్పటి టీడీపీ ప్రభుత్వంలో 12 ఎకరాల స్థలాన్ని లాగేశాడు. అయితే అనాథలు అనాథలుగానే మిగిలారు తప్పితే జగదీశ్వరుడు మాత్రం బ్యాంకుల్ని ముంచేసి అపర కోటీశ్వరుడిగానే చలామణీ అవుతున్నాడు. అనాథ వృద్ధుల కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఇంచీ కూడా నిర్మాణాలు జరగలేదు. మరో గమ్మత్తేంటంటే ఏపీ నేరాన్వేషణ సంస్థ (సీఐడీ) సైతం స్వాధీన పర్చుకున్న ఆస్తుల్నీ బ్యాంకులో తనఖా పెట్టి డబ్బు లాగేసి సీఐడీ అధికారుల్ని కూడా బురిడీ కొట్టించేశాడు. సీఐడీ ఇప్పటికే జగదీశ్వరుడి మీద రెండు కేసుల్ని నమోదు చేసింది. అంతే కాకుండా ఆ స్థలంలో హెచ్చరిక బోర్డుల్ని కూడా ఏర్పాటు చేసింది. అయినా సదరు స్థలాన్ని బ్యాకులో తనఖా పెట్టి జగదీశ్వరుడు డబ్బు లాగేశాడు. ఇదొక్కటే కాదు..ఏపీ రాజధాని మంగళగిరిలో కూడా 10/22 నంబర్‌తో జగదీశ్వరుడిపై సీఐడీ కేసు నమోదు చేసింది. తప్పుడు పత్రాలతో భీమిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూమిని రిజిస్టర్ చేసుకొని ఆ డాక్యుమెంట్లు పెట్టి యూనియన్ బ్యాంకులో జగదీశ్వరుడు భారీ రుణాన్ని కొట్టేశాడు.

ఈ రుణాలన్నీ తన కంపెనీ పేరుమీదే తీసుకున్నట్టు స్పష్టమైన ఆధారాలున్నప్పటికీ సీఐడీ మాత్రం కేసును ముందుకు సాగనీయడం లేదు. ఇవి కాకుండా విశాఖలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఈ జగదీశ్వరుడిపై అనేక కేసులున్నాయి. అయినా ప్రభుత్వ పెద్దల సహకారంతో యథేచ్ఛగా కాలర్ ఎగరేసుకుంటూ వైట్ కాలర్ నేరాల్లో అగ్రగామిగానే ఉన్నాడు. సీఐడీ, ప్రభుత్వ ఎందుకు వెనకడుగు వేస్తోందో వారికే తెలియాలని విశాఖ వాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**ఇదిగో జగదీశ్వరుడి కేసుల చిట్టా**

-2021లో జగదీశ్వరుడిపై ఏపీఎస్ఎఫ్‌సీ చెక్ బౌన్స్ ఫిర్యాదివ్వగా ఇప్పటికీ నాన్ బెయిలబుల్ వారెంట్ పెండిరగ్‌లో ఉంది.

- 2016లో జగదీశ్వరుడిపై వుడా ల్యాండ్ పూలింగ్ కేసు నమోదు చేయించింది.
- 2022లో రాజేశ్వరి అనే మహిళ తన సొమ్ము రికవరీ చేయాలంటూ కేసు వేయగా అది ప్రస్తుతం కోర్టులో పెండిరగ్ ఉంది.
- 2022లో బోటు లక్ష్మీ కామేశ్వరి అనే మహిళ తన సొమ్ము ఎగ్గొట్టారని కేసు వేశారు.
- 2022లో కె.శివకుమార్ అనే వ్యక్తి జగదీశ్వరుడు తన వద్ద నుంచి సొమ్ము తీసుకుని ఎగ్గొట్టినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.
- 2022లో కోరికన ఫల్గుణ కుమార్ అనే వ్యక్తి జగదీశ్వరుడు సొమ్ము ఎగవేతకు సంబంధించి పోలీసుల్ని ఆశ్రయించారు.
- 2015లో సేల్‌డీడ్ క్యాన్సిలేషన్‌కు సంబంధించి వుడా ఫిర్యాదు చేసింది.
- 2022లో ఆదిత్య అసోసియేట్స్ అనే సంస్థ సొమ్ము ఎగవేతకు సంబంధించి జగదీశ్వరుడిపై కేసు నమోదు చేయించింది.
- లక్కీ రీటెయిల్ స్టోర్స్ అనే సంస్థ కూడా 2022లో జగదీశ్వరుడిపై రుణం ఎగవేతకు సంబంధించి కేసు నమోదు చేయించింది.
- 2022లో ఓ కేసుకు సంబంధించి చర్చలు జరుపుకొందామని జగదీశ్వరుడ్ని ముందుకు రమ్మన్నా రాకపోవడంతో కేసు నమోద్కెంది. ప్రస్తుతం ఆ కేసు కూడా కోర్టులో పెండింగ్‌లో ఉంది.
- జి.వెంకటేశ్వరరావు అనే వ్యక్తి తన పరువుకు నష్టం కలిగించారంటూ జగదీశ్వరుడిపై 2022లో కేసు వేశారు.
- భాగస్వామిగా ఉంటూ జగదీశ్వరుడు నిధులు దుర్వినియోగం చేశారంటూ 2021లో త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.
- తప్పుడు పత్రాలు సృష్టించి, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ 2022లో జగదీశ్వరుడిపై త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.
- 2021లో సాక్ష్యాత్తూ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రారే జగదీశ్వరుడిపై సంస్థ ప్రారంభించి, లెక్కలు సరిగా చూపించడం లేదని ఆరోపిస్తూ జగదీశ్వరుడిపై కేసు నమోదు చేయించారు.
- 2022లో కూడా ప్రభుత్వాన్ని మోసం చేశారంటూ జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి మళ్లీ జగదీశ్వరుడిపై మరో కేసు నమోదు చేయించారు.
- బ్యాంకు నుంచి రుణాలు తీసుకుని, మోసం చేసినందుకు జగదీశ్వరుడితో పాటు మరో 32మందిపై లుకవుట్ నోటీసు జారీ అయ్యాయి.
- నకిలీ పత్రాలు సృష్టించి, ఫేక్ ఇన్‌పుట్ క్రెడిట్ ద్వారా మోసం చేస్తున్నందుకు జీఎస్‌టీ అధికారులు జగదీశ్వరుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయించారు. ఇందుకు సంబంధించి ప్రస్తుతం కోర్టులో లావాదేవీలు నడుస్తున్నాయి.
- ఫోరెన్సిక్ ఆడిట్ విషయంతో పాటు నిధుల మళ్లింపు, బ్యాంకు రుణాల ఎగవేతకు సంబంధించి ఆర్‌బీఐ సైతం జగదీశ్వరుడిపై కేసు నమోదు చేయించింది.
- ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించారనే ఆరోపణలపై 2013లో జగదీశ్వరుడిపై సీఐడీ కేసు నమోదు చేసింది.
- తనవి కాని స్థలాల్ని బ్యాంకుకు తనఖా పెట్టి రుణం పొందినట్టు కూడా ఫిర్యాదులున్నాయి.
- తన రిసార్టులో పేకాట ఆడిస్తున్నారనే ఆరోపణలపై భీమిలి పోలీసులు ఏపీ గ్యాంబ్లింగ్ యాక్టు ప్రకారం జగదీశ్వరుడిపై కేసు నమోదు చేశారు.
- చర్చలు జరిపేందుకు రమ్మంటున్నా రాకపోవడంపై జగదీశ్వరుడి సంస్థకు 2022లో ఆర్బిట్రేషన్ నోటీసులు జారీ అయ్యాయి.
- భూ లావాదేవీలకు సంబంధించి తప్పుడు పత్రాలు సృష్టించి మోసం చేసిన కేసులో అర్జాల శ్రీనివాసరావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగదీశ్వరుడిపై మంగళగిరిలోని సీఐడీ అధికారులు 2022లో కేసు నమోదు చేశారు.
- తీసుకున్న సొమ్మును తిరిగి ఇవ్వకపోవడంపై జగదీశ్వరుడిపై 2022లో శ్రీ రాజరాజేశ్వరి ఫైనాన్స్ అనే సంస్థ పాలకొల్లులో సివిల్ కేసు దాఖలు చేశారు.
- సేల్ ఒప్పందాలకు సంబంధించి లేని సంస్థల్ని సృష్టించి, నకిలీ పత్రాలతో మోసం చేశారనే ఆరోపణలపై 2023లో జగదీశ్వరుడిపై విశాఖ త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.
- ఇవి కాకుండా సీఐడీ అధికారులు కూడా అనేక కేసులకు సంబంధించి జగదీశ్వరుడిపై ఇప్పటికే దర్యాప్తు జరుపుతున్నారు.

# విలీన గ్రామాల్లో మంచి నీటి సరఫరాకు రూ.106 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రూ.24 కోట్లతో ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేసేందుకు టెండర్లు సిద్ధం చేశామని చెప్పారు. అలాగే రానున్న మూడు నెలల్లో నగరపాలక సంస్థ మొత్తం డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తామని, అందరూ భాగంగానే మిర్తిబట్టికి రూ.40 కోట్లతో పనులకు రీటెండర్లు పిలవడం, సీవేజ్ ప్లాంట్ రూ. 30 కోట్లతో తిరిగి పనులు ప్రారంభిస్తామన్నారు. పారిశుద్ధ నిర్వహణ శత శాతం పక్కాగా జరగాలని, డ్రైనేజీల నుంచి పూడిక తొలగింపు విషయంలో అలసత్వం వద్దని, 20 టన్నుల సామర్థ్యం గల మూడు టిప్పర్లను ఏర్పాటు చేసి, చెత్తను కాపులుప్పాడ పవర్ ప్లాంట్ కు తరలించాలని చెప్పారు. ఖాళీగా ఉన్న ప్రైవేటు సైట్ల యజమానులకు నోటీసులు పంపించి పొదలు తొలగించాలని, వాటికి ప్రహరీలు కట్టించుకునేలా ప్రోత్సహించాలని, ఖాళీ సైట్లకు పన్ను వసూలు చేయాలని చెప్పారు. ప్రాపర్టీ పన్ను మొండి బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాలని, నీటి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేసి అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే నగరపాలక సంస్థకు ప్రతిరోజూ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారికి, సిటిజన్ చార్టర్ ప్రకారం పని వెంటనే జరిగేలా చూడాలని ఆదేశించారు. శ్రీకాకుళం నగర సుందరీకరణ, రివర్ ఫ్రంట్ అభివృద్ధి, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు, విహారానికి తగిన ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సమీక్షలో కమిషనర్ చల్లా ఓబులేసు, పబ్లిక్ హెల్త్ ఈఈ సుగుణాకర రావు, మున్సిపల్ ఇంజనీర్ గంగాధరరావు, ఇంజనీరింగ్, ప్లానింగ్, రెవిన్యూ తదితర సిబ్బంది హాజరయ్యారు.

# డీసీసీబీ రుణాల రికవరీ పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

9 మల్టీపర్పస్ ఫెసిలిటీస్ కేంద్రాలను నిరుపయోగంగా ఉంచొద్దని వాటిని వేగంగా అద్దెకు ఇవ్వాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఖర్చులు పోగా నికర ఆదాయం రూ. 1.60 కోట్లు ఆర్జించినట్టు ప్రకటించారు. ఈ సమావేశంలో బ్యాంకు సీఈఓ డీవీఎస్ వర్మ, అనకాపల్లి జిల్లా సహకార అధికారి ప్రేమ స్వరూపా రాణి, ప్రాథమిక సంఘాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 31న మెగా రక్తదాన శిబిరం



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** గాజువాక వెంకీ బాయ్స్ ఆధ్వర్యంలో ఈనెల 31 న పాత గాజువాకలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు.ఈ మేరకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా విజయవాడలో గోడపత్రికను ఆవిష్కరించారు.శ్రీ లక్ష్మీ ఫర్నీచర్ అధినేత తిరిమిరెడ్డి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పల్లా పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వద్ద జరిగే శిబిరంలో వందలాదిగా యువత పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయనున్నారని చెప్పారు. కార్యక్రమంలో బుల్లెట్ శ్రీనివాస్, జనపరెడ్డి సురేష్, తంకల సతీష్, మోహన్ కృష్ణ, కోవిలపల్లి జోగి నాయుడు, చంద్రమౌళి పాల్గొన్నారు.

# పూర్తయిన స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ



**దేవరాపల్లి, జులై 25, మేజర్‌న్యూస్:** 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి స్టూడెంట్స్ కిట్స్ దేవరాపల్లి మండలం అంతా పంపిణీ కార్యక్రమం పూర్తి అయినట్లు మండల విద్యాశాఖాధికారులు బి. పడాల్దాస్, వి ఉషారాణి తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల విద్యార్థులకు , కేజీబీవీ, ఏపీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలకు, స్టూడెంట్ కిట్ లో భాగంగా ఒక్కొక్క విద్యార్థికి మూడు జతల యూనిఫాం, జత బూట్లు, సాక్సులు, టై, బెల్ట్, స్కూల్ బ్యాగ్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ ఇవ్వటం జరిగిందన్నా రు. కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.నూతన విద్యా విధానం 2020లో ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలలో శిక్షా శాప్తా హ్ కార్యక్రమం వారం రోజుల పాటు దిగ్విజయంగా జరుపుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా నాలుగో రోజు సాంస్కృతిక దినోత్సవాన్ని పాఠశాలలో నిర్వహిం చారు. విద్యార్థులు శాస్త్రీయ, జాన పద నృత్యాలు, నాటికలు, పెయింటింగ్, రకరకాల సంస్కృతులను మేళవిస్తూ, ప్రదర్శనలను, ప్రదర్శించారు. దీనివలన విద్యార్థులు వివిధ సంస్కృతుల పట్ల అవగాహనను, విజ్ఞానమును, సమగ్ర భావా న్ని, వైవిధ్యాన్ని తెలుసుకోవటమే కాకుండా, వివిధ సంస్కృతులను గౌరవించటం, సమగ్రత గల భారత పౌరులు గా తీర్చిదిద్ద బడతారని వారు తెలిపారు.

## సభ్యుల ప్రశ్నలకు చురుగ్గా స్పందించి ఆకట్టుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్



నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్: రామ్మోహన్ నాయుడు లోక్‌సభలో మంత్రిగా మొదటి ప్రశ్నోత్తరాల సమయంలో "ఇండియన్ ఎయిర్‌వేస్: ది న్యూ రైల్వేస్ ఆఫ్ మోడ్రన్ ఇండియా," రామ్మోహన్ నాయుడు కింజరాపు లోక్‌సభలో అత్యంత పిన్న వయస్కుడైన క్యాబినెట్ మంత్రి అయిన రామ్మోహన్ నాయుడు పౌరవిమానయాన శాఖ మంత్రిగా తన మొదటి ప్రశ్నోత్తరాల సమయానికి హాజరవడంతో ఒక ముఖ్యమైన ఘట్టం జరిగింది. సెషన్ రాజకీయ స్పెక్ట్రమ్ అంతటా సభ్యుల నుండి విస్తృతమైన చప్పట్లతో గుర్తించబడింది, అతని సహజత్వం మరియు బాగా సంసిద్ధతను గుర్తించింది. ప్రశ్నలను సమర్థవంతంగా పరిష్కరించినందుకు స్పీకర్ కూడా ఆయనను అభినందించారు. రామ్మోహన్ నాయుడు తన తొలి సెషన్‌లో ఎంపీల ప్రశ్నలను చురుగ్గా సంధించి, సమగ్ర సమాధానాలు అందించడం ద్వారా అసాధారణమైన సామర్థ్యాన్ని ప్రదర్శించారు. అతని ప్రతిభకు అతని సహచరుల నుండి ప్రశంసలు మరియు మద్దతు లభించాయి.కృతజ్ఞతలు తెలిపిన రామ్మోహన్ నాయుడు, మద్దతు మరియు సహకరించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచానికి ఏవియేషన్ హబ్‌గా మార్చేందుకు సహకారంతో పనిచేయడానికి తన నిబద్ధతను నొక్కిచెప్పారు. ఎంపిల అభివృద్ధి ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తూ, రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, "ఒక దశాబ్దం క్రితం వారు రైల్వే స్టేషన్లు మరియు రైలు స్టాపేజ్‌లు కావాలని కోరినట్లుగానే నేడు, ఎంపీలు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నారు మరియు విమానాశ్రయాలు, విమానాశ్రయాల విస్తరణ మరియు విమాన కనెక్టివిటీ కోసం అడుగుతున్నారు. మోడీ నాయకత్వంలో ఇండియన్ ఎయిర్‌వేస్ కొత్త రైల్వే అవుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఛార్జీల ధరల గురించి ఒక ప్రశ్నను ప్రస్తావిస్తూ, రామ్మోహన్ నాయుడు తన ప్రారంభోత్సవం రోజున విమాన ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించారు. పౌరులందరికీ 'ఎగిరే సౌలభ్యాన్ని' పెంపొందించడంపై తన ప్రాథమిక దృష్టి ఉంటుందని ఆయన సభకు హామీ ఇచ్చారు.మంత్రిగా రామ్మోహన్ నాయుడు తొలి ప్రశ్నోత్తరాల సమయం ఆయన పదవీకాలానికి సానుకూల టోన్‌ని సెట్ చేసింది, సవాళ్లను స్వీకరించడానికి మరియు విమానయాన రంగాన్ని కొత్త శిఖరాల వైపు నడిపించడానికి ఆయన సంసిద్ధతను హైలైట్ చేసింది.

## అచ్చన్నతో సారవకోట నాయకులు

**- సారవకోట అభివృద్ధికి సహకరించండి**
**- టిడిపి మండల అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ**



సారవకోట, జూలై 25, మేజర్‌న్యూస్: అమరావతి క్యాంపు కార్యాలయంలో (సచివాలయం క్యాంపు) నరసన్నపేట నియోజకవర్గ టీడీపి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ,మార్కెటింగ్,మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన సారవకోట మండల టిడిపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ టీడీపీ నాయకులు ప్రముఖ జ్యోతిష్యుడు పెద్దలు నక్క పాపారావు, టీడీపీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జి పట్ట ఉమామహేశ్వరరావు, వాండ్రాయి సర్పంచ్ పోలాకి చిన్నబాబు టీడీపీ యువ నాయకులు నక్క తవిటినాయుడు,బర్ల రాంబాబు, నక్క ఈశ్వరరావు ఉన్నారు. సారవకోట మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని అచ్చన్నకు విజ్ఞప్తి చేసిన మండల నాయకులు.

## బొబ్బిలిలో నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**సెక్రటేరియట్‌లో సంబంధిత మంత్రిని కోరిన ఎమ్మెల్యే బేబినాయన, బార్ అసోషియేషన్ సభ్యులు**



బొబ్బిలి, జూలై 25, మేజర్‌న్యూస్: బొబ్బిలిలో నూతనంగా నిర్మించబోయే కోర్టు భవన నిర్మాణానికి వీలుగా నిధులు మంజూరు చేయమని నేడు సెక్రటేరియట్లో లా-మినిస్టర్ గౌరవనీయులు శ్రీ నాస్యం మొహమ్మద్ ఫరూక్ ని మరియు మినిస్టర్ కొండపల్లి శ్రీనివాస్ ని బొబ్బిలి శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) గారి సహకారంతో వారి ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేసిన బొబ్బిలి బొబ్బిలి బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు.ఈ మేరకు గురువారం వినతి పత్రం అందుకున్న ఇరువురు గౌరవ మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ పి. మోహన మురళి కుమార్, జనరల్ సెక్రటరీ కొల్లి సింహాచలం,సీనియర్ న్యాయవాదులు చెల్లారపు సత్యనారాయణ, కండాపు.మ ప్రసాదరావు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో 26 జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

విజయనగరంబ్యూరో, జూలై 25, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, బోధన ఆసుపత్రి పరిధిలో 26 జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పద్మ లీల తెలిపారు. ఈ పోస్టులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీకి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం %http://vizianagaram.ap.gov.in, http://vizianagaram.nic.in% తదితర వెబ్ సైట్ లను సందర్శించి తెలుసుకోవాలని కోరారు.

## ఉపాధ్యాయులే లైంగికంగా వేధిస్తున్నారు

**- విచారణ జరిపిన విద్యాశాఖ అధికారులు**
**- త్వరలో పాఠశాల విద్యా శాఖకు నివేదిక**

నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్: విద్యాబుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యాయులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఉన్నత పాఠశాలలో ప్లస్ టు చదువుతున్న విద్యార్థినులు విద్యా శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశం అయింది. ఈ సంఘటన పై స్పందించిన పాఠశాల విద్యాశాఖ అధికారులు విచారణ నిమిత్తము జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు టెక్కలి ఉప విద్యాశాఖ అధికారి నేతృత్వంలోని విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ సంఘటన నరసన్నపేట మండలం ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోజరిగింది. ప్లస్ టు చదువుతున్న విద్యార్థినులు తమను ఒక ఉపాధ్యాయుడు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని , ఇద్దరు ఉపాధ్యాయులు ఆ ఉపాధ్యాయునకు సహకరిస్తున్నారంటూ విద్యా శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఆదేశాలతో శాఖా పరమైన విచారణ నిమిత్తము టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి. విలియం, జి సి డి ఓ నీరజ, తో కూడిన బృందం బుధవారం ఉర్లాం ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయుల సమక్షంలో విద్యార్థినులను ,ఉపాధ్యాయులను విచారించారు. పాఠశాల విద్యాసంచాలకుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఈ విచారణ జరిగినట్టు సమాచారం. నివేదికను త్వరలో పాఠశాల విద్యాశాఖ అధికారులకు అందించేందుకు అధికారులుసమాయత్తమవుతున్నారు.

# మన ఆరోగ్యం, మన చేతుల్లోనే




శ్రీకాకుళం, జూలై 25, మేజర్‌న్యూస్: ఆరోగ్యపై అశ్రద్ధ వహించద్దని, మన ఆరోగ్యం, మన చేతుల్లోనే ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రముఖ వైద్యులు డాక్టర్. వందాన. శిమ్మన్న గురు వారం తెలిపారు. స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్ద ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన. అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్. వందాన.శిమ్మన్న మాట్లాడుతూ వాతావరణ మార్పులు దృష్ట్యా డెంగ్యూ, విష జ్వరాలు వచ్చే అవకాసాలు ఎక్కువని, వీలైనంత వరకు ఆరుబయట దొరికే ఆహారానికి దూరంగా ఉండాలని, అప్పుడే మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. శ్రీకాకుళం జేసీఐ శ్రీకాకుళం మెయిన్ వారోత్సవాలలో భాగంగా ఆరోగ్యం, శుభ్రత, పరిశుభ్రతలపై , అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం మంచి ఆలోచనన్నారు. జిల్లా కలెక్టర్ , ఎస్పీ తోపాటు ప్రభుత్వాధికారులు ప్రతి రోజు సీజనల్ వ్యాధులపై అప్రమత్తత చెయ్యటం హర్షణీయమన్నారు. అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ వాతావరణంలో గోరువెచ్చని నీటిని త్రాగటం శ్రేయస్కరమని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు తమ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలన్నారు. తుఫాను కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆరోగ్యం బాగుంటే, అదే నిజమైన సంపదన్నారు. ఉపాధ్యక్షులు ఉర్లం. శివతేజ మాట్లాడుతూ ఆహారం తినక ముందు, తిన్నతర్వాత, కాల కృత్యాలు తీర్చుకున్నాక మన చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, ఇంట్లో పరిసరాలతో పాటు, చుట్టి ప్రక్కల పరిసరాలను శు భ్రపరుచుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో స్థానికులు, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ ట్రెజరర్ బి. మధు, ఉపాధ్యక్షులు ఆర్ శ్రీనివాసరావు, మనీష్, కిల్లి.జైక్రిష్ణ , పొడుగు. చరణ్, జి. జనార్దన్ తవుడు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల భారీ నుండి విద్యార్థలను యువతను కాపాడాలి

**ఏఐవైఎఫ్ డిమాండ్**




టెక్కలి, జూలై 25, మేజర్‌న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా టెక్కలి మండల కేంద్రంలో అఖిలభారత యువజన సమాఖ్య టెక్కలి నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంగా జరుగుతున్న మత్తు పదార్థాలపై అమ్మకాలుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ర్యాలీ, మానవహారం స్థానిక ఇందిరాగాంధీ కూడలి వద్ద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావు లు మాట్లాడుతూ అనేక ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు, గుట్కా, ఖైనీ వ్యాపారాలు కొనసాగుతున్నయని వాటిని నిలువరించడంలో ప్రభుత్వ అధికారులు, పోలీసు వ్యవస్థ జాప్యం చేస్తున్నాయని అన్నారు. భారతదేశంలో యువత ఎక్కువమంది ఉన్నప్పటికీ ఈ మత్తు పదార్థాల ద్వారా దేశంలో ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తులకు పోర్టులు అప్పగించి ఆ పోర్టుల ద్వారా డ్రగ్స్,హెరాయిన్, కోకాయిన్ లాంటి మత్తు పదార్థాలు దేశవ్యాప్తంగా యువత వద్దకు చేరే విధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని వారన్నారు. తక్షణమే జరుగుతున్న మత్తు పదార్థాల వ్యాపారాన్ని, గుట్కా, ఖైనీ అమ్మకాన్ని నిషేధించాలని లేనియెడల అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యక్ష, పరోక్ష పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ పూర్తి సంఘీభావం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి,ఏఐవైఎఫ్ నాయకులు ప్రేమ్ చందు,కిషోర్, గురుమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

# పాపం హెడ్ పోస్ట్ ఆఫీస్

**-వీధి దీపాలు పనిచేయక గాఢాంధకారంలోనే రాత్రుళ్ళు -వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలకు నానాపాట్లు -కమిషనర్ షాప్ జరా దయ చూపరాదే**

పార్వతీపురం, జూలై 25, మేజర్‌న్యూస్: పార్వతీపురం మున్సిపాలిటీలో 14వ వార్డు ప్రాంతాన్నిధి ఓ ప్రత్యేక స్థానం. అటు దాదాపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఇటు రవాణా వ్యవస్థలకు మరోవైపు న్యాయ, పోలీసు, అడ్మినిస్ట్రేటివ్ తదితర శాఖల జిల్లా ఉన్నతాధికారుల నివాస సముదాయాలు రక్షణగా ఉండే ప్రాంతం. అయినప్పటికీ హెడ్ పోస్ట్ ఆఫీస్, గుడ్ షెడ్ రోడ్డు కాలనీ వాసులకు నిత్య కష్టాలు తప్పడం లేదు. చీకటి పడిందంటే కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ చెమ్మ చీకటిలో బతుకు గడపాల్సిందే. పేరుకు కాలనీ వీధుల్లో 12 వీధి దీపాల స్తంభాలు ఉన్నప్పటికీ దాదాపు అన్ని ఉత్సవ విగ్రహాలుగా పనిచేస్తున్నాయంటే అతిశయోక్తి లేదు. ఫలితంగా వాటిలో ఒకటి రెండు తప్ప మిగతావన్నీ మూలకు చేరి ఉన్నాయి. గత కొన్నాళ్లుగా ఈ పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజలు అధికారులు దృష్టిలోకి తీసుకువెళ్లిన ప్రయోజనం శూన్యం. వీటికి తోడు చీకటి పడితే పోస్ట్ ఆఫీస్ రోడ్డులో వీధి కుక్కల స్వైర విహారం వేరే చెప్పనక్కర్లేదు. ఎప్పుడు ఎవరికీ ప్రాణాలు మీదకి తెస్తాయో తెలియని భయానక పరిస్థితి. బుధవారం రాత్రి విచిత్రంగా కారు చీకట్లో కానరాక ఓ మనిషి కుక్కని తొక్కడంతో ఆ వ్యక్తి ని కరిచిన బాధాకర విషయం చోటుచేసుకుంది సదర వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. ఇవి చాలదన్నట్లు వీధిలో నిరుపయోగంగా పడి ఉన్న పోలీస్ శాఖకు చెందిన ఖాళీ స్థలం మూలంగా డొంకలు తుప్పలు పెరిగి అడవి వాతావరణన్ని తలపిస్తుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీంతో రాత్రిపూట విష సర్పాలు సంచారం చేస్తూ ప్రజలకు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి ఎప్పుడు వీటి మూలంగా ఏ ప్రమాదం సంభవిస్తుందో అన్న భయం మాత్రం ప్రజలను వదలడం లేదు. అధికారం మారిన సేవలో మార్పు రాలేదని ప్రజలు నిట్టూర్చడం తప్ప చేసేదేమీ లేక నిరుత్సాహంతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా కమిషనర్ గారు వాస్తవ పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు చేపట్టి వీధిలైట్లు వీధి కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు మరి అధికారుల చట్టం ఏ మేరకు ఉండి వాసులకు సంతృప్తిని కలిగిస్తుందో వేచి చూడాల్సిందే. ఉమామహేశ్వరరావు (న్యాయవాది)గత మూడు నెలలుగా వీధిలైట్లు మరమ్మతులకు గురై దీపకాలు వెలగడం లేదు పరిస్థితి అద్వానంగా ఉన్న సంబంధిత శాఖ స్పందించకపోవడం విచారకరం ఇప్పటికైనా చర్యలు చేపట్టి కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరుతున్నాం. జి చంద్రకళ (గృహిణి) వీధిలో కుక్కల బెడద రాత్రి అయితే వీధిలైట్లు ఎరగక చీకటి మయం కావడంతో రోడ్డు నుండి ఇంటికి రావాలంటే నాన్న అవస్థలు పడుతున్నావ్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

ఎస్ శ్రీనివాసరావు (మాజీ కౌన్సిలర్) 14వ వార్డులో పలు సమస్యలు దృష్టి వేశాయని పలుమార్లు సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన పనులు తప్ప శాశ్వత పరిష్కారం లేదని వాపోయారు.

# వ్యాపార నైపుణ్యాలు పెంచుకోండి ఉపాధి పొందండిలి

**జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్**




పార్వతీపురం, జూలై 25, మేజర్‌న్యూస్: వ్యాపార నైపుణ్యాలు పెంచుకొని, వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ కోరారు. నైపుణ్యాలతో అద్భుతమైన అవకాశాలు వస్తాయని, పలువురికి ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆశా దీపాలుగా నిలవగలరని అన్నారు. పార్వతీపురం ఐటిడిఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా పరిశ్రమల సంస్థ, నాబార్డు తదితర సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు., ఇతర రంగాలను విభజించి వాటి వివరాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. అర్హత, వనరులు ఉన్న అభ్యర్థులకు రుణాల మంజూరులో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ స్వంత కాళ్ళ మీద నిలబడాలి అనేది లక్ష్యం అన్నారు. అవసరమైన శిక్షణ ఇచ్చుటకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగితే పలువురికి ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఒత్సాహికుల నుండి ప్రతి నెల దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన చెప్పారు. వ్యాపార నైపుణ్యాలు పెంచుకోవాలని ఆయన సూచించారు. కోటి రూపాయలు వరకు రుణాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఔత్సాహికులు సీతానగరం మండలం నుండి బంకూరు హేమలత మాట్లాడుతూ రుబ్బు మిషను ఉందని, దానిని విస్తరించుటకు ప్రయత్నిస్తున్నామని, రుణాలు మంజూరు చేయాలని కోరారు. గరుగుబిల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన సీరపు శంకర రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకం క్రింద రుణాలు పొంది యూనిట్ నెలకొల్పి ఆరు కుటుంబాలకు ఉపాధి కల్పించామని చెప్పారు. అగ్రికల్చర్ బి.ఎస్సి చదివి తేనె తయారి పరిశ్రమను నిర్వహిస్తున్న వర్మ మాట్లాడుతూ తేనె తయారి చేస్తున్నామని, మార్కెటింగ్ కు సహకరించాలని కోరారు. డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు సాయి కుమార్, నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ దినేష్ కుమార్ రెడ్డి, ఎస్ బి ఐ రీజనల్ మేనేజర్ బి బి సాహు, ఖాదీ పరిశ్రమల బోర్డు అభివృద్ధి అధికారి రవి కుమార్ , ఔత్సాహికులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల త్యాగం మరువలేనిది

**- ఆలయంలో ప్రత్యేక పూజలు - వారిని సాదరంగా స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ గొండు జగపతి, ఆలయ అర్చకులు - ఎమ్మెల్యే గొండు శంకర్ సూచనల మేరకు రైతులకు అన్ని ఏర్పాట్లు**



శ్రీకాకుళం, జూలై 25, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అమరావతి 33వేల ఎకరాల పంట భూములను అందించారని వారి త్యాగం మరువలేనిదని మాజీ ఎంపీపీ గొండు జగపతి అన్నారు. 2022 సెప్టెంబరు 12న అమరావతి టు శ్రీకాకుళం పాదయాత్ర నిర్వహించిన అమరావతి రైతులు ఆదిత్యుని దర్శించుకున్నారు. అయితే వారి ఆకాంక్ష నెరవేరడంతో పాటు మరలా అమరావతి రాజధానిగా నిర్మాణం జరుగుతుండడంతో రైతులు మరలా ఇప్పుడు అరసవల్లి ఆదిత్యుని ఆలయాన్ని దర్శించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంతో ఆయన సూచనల మేరకు మాజీ ఎంపీపీ గొండు జగపతి, టీఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజాశంకర్‌లు అమరావతి రైతులకు సాదరంగా స్వాగతం పలికి ఆలయానికి తీసుకువచ్చారు. అమరావతి రైతులు ఆలయ ఈవో ఎస్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆదిత్యునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ జగపతి మాట్లాడుతూ అమరావతి రైతులు ఎంతో ఇబ్బందులు పడి మూడు పంటలు పండే పంట భూములను రాజధాని నిర్మాణానికి అందించారన్నారు. రాష్ట్ర ప్రజలు అమరావతి రైతుల త్యాగాలకు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలిపారు. 2019లో జగన్‌మోహనరెడ్డి పాలనలో రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతుందని రైతులంతా ఆకాంక్షించారని, కానీ ఆ ఐదేళ్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పాలన సాగించారన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి దేశంలో రాష్ట్ర పరువును పూర్తిగా దిగజార్చారన్నారు. అమరావతి ప్రాంత రైతులు రాజధానిగా అమరావతినే కొనసాగించాలని గతంలో అమరావతి నుండి అరసవల్లి వరకు పాదయాత్ర చేశారని తెలిపారు. 2019 డిసెంబర్‌లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతిలో శాసనసభ రాజధానితో సహా రాష్ట్రానికి మూడు రాజధానులను ప్రతిపాదిస్తూ అసెంబ్లీలో బిల్లును ప్రతిపాదించి ఆమోదించిందన్నారు. అప్పటి నుంచి అమరావతి ప్రాంత రైతులు అమరావతి పరిరక్షణ సమితి పేరుతో నిరసనలు మొదలుపెట్టారని వివరించారు. అప్పటి నుంచి కొనసాగుతున్న అమరావతి ఉద్యమం కూటమి ప్రభుత్వం గెలుపుతో విజయం సాధించిందన్నారు. ఇందులో భాగంగా గురువారం పుణ్యక్షేత్రమైన అరసవల్లి ఆదిత్యున్ని దర్శించుకున్నారని తెలిపారు. టీడీపీ నాయకులు ఉంగటి రమణ మాట్లాడుతూ గొండు శంకర్ అసెంబ్లీ సమావేశాల్లో ఉండడంతో ఆయన సూచన మేరకు అమరావతి రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో గొండు శంకర్ చూపుతున్న చొరవకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాయిపల్లి అర్జున, టీడీపీ నాయకులు, అమరావతి రైతులు పాల్గొన్నారు.

## వార్డు సందర్శనలో కమిషనర్‌కు ఫిర్యాదులో వెల్లువ

**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
**-మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**



బొబ్బిలి, జూలై 25, మేజర్‌న్యూస్: విజయనగరం కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "వార్డు సందర్శన కార్యక్రమం గురువారం మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలోగల 10వ వార్డు గొల్లపల్లి సచివాలయం పరిధిలో గల అంబేద్కర్ కాలనీ, హరిజనవీధి, దాడితల్లి కాలనీ, చింతాడ వీధి మరియు ఎగువ వీధి ఏరియాలలో కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి పాల్గొన్నారు. అంబేద్కర్ కాలనీ మరియు హరిజనవీధి ఏరియాలలో రెవెన్యూ, మరియు ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణకు, త్రాగునీటి సరఫరాకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాగా ఆయా సమస్యలను పరిష్కరించబడతాయని తెలి యజేశారు. మైనర్ మరియు మేజర్ రోడ్లు, కాలువల నిర్మాణం చేయాలని ప్రజలు ఫిర్యాదులు చేయగా ప్రస్తుతం రోడ్లు అవసరం ఉన్న ప్రాంతాలలో తాత్కాలికంగా గ్రావెల్ రోడ్లు వేయబడతాయని, బడ్జెట్ను బట్టి అంచనాలు తయారుచేసి కౌన్సిల్లో పొందుపరిచిన పిదప శాశ్వత రోడ్లు మరియు కాలువలకు పనులు చేపట్టబడతాయని తెలియజేశారు. ఎలక్ట్రికల్ పోల్ వేయవలసినదిగా ఫిర్యాదు రాగా సదరు ధరఖాస్తును ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి పంపుతామని తెలియజేశారు. తదుపరి అంగన్వాడీ కేంద్రం మరియు డి. పి. ఈ. పి. స్కూలు, గొల్లపల్లి లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గౌరవ బొబ్బిలి పురపాలక సంఘ చైర్ పర్సన్ సావు వెంకట మురళి కృష్ణ,టి. డి. పి. పట్టణ అధ్యక్షులు ఆర్. శరత్ ,వార్డు కౌన్సిలర్, వార్డు ఇంచార్జీలు , రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకిరీ నోటిఫికేషన్

**-అదనపు పోస్టులు జోడించి మళ్లీ నోటిఫికేషన్**
**-గతంలో దరఖాస్తు చేసిన వారూ మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు**

విజయనగరంబ్యూరో, జూలై 25, మేజర్‌న్యూస్: ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో పోస్టుల భర్తీ కోసం గతంలో జారీ చేసిన 1/23 నోటిఫికేషన్ ను రద్దు చేసి దాని స్థానంలో అదనపు పోస్టులు జోడించి మళ్లీ నోటిఫికేషన్ ఇస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పద్మలీల తెలిపారు. గతంలో దరఖాస్తు చేసిన వారూ మళ్లీ ఈ నోటిఫికేషన్ కింద మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో 13, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో 69 పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. యీ పోస్టులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం %www. vizianagaram.nic.in% వెబ్ సైట్ లో తెలుసుకోవచ్చుని పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక తోనే మానసిక ప్రశాంతత : కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం రూరల్, జులై 25, మేజర్‌న్యూస్: మండలంలోని అడ్డాపు శీల గ్రామ సమీపంలో అతి పురాతనమైన, స్వయంభుగా వెలసినటువంటి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సందర్శించారు. ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రం కావడంతో కలెక్టర్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు పూర్ణ కుంభంతో మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకుతూ,. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు తీర్థప్రసాదాలను పురోహితులు అందజేశారు. కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయంభూగా వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ విశిష్టతను, పురాతన చరిత్రను పురోహితులు కృష్ణ చంద్ర శర్మ, కలెక్టర్ కు వివరించారు.

## పనిచేయని ఈవిఎంల తరలింపు

**వాహనాలను పోలీస్ ఎస్కార్ట్ తో పంపాలి :జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్**

విజయనగరం బ్యూరో, జూలై 25, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల ఈ వి ఎం గోడౌన్ లో ఉన్న పని చేయని, అదనంగా ఉన్న, ఎన్నికలలో డెమో కు వినియోగించిన డమ్మీ ఈ వి ఎం లను బెంగుళూరు లో నున్న బెల్ కంపెనీ కు గురువారం రెండు వాహనాల లో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యం లో పంపించారు. ఎన్నికలలో వినియోగించని (డిఫెక్ట్ ) ఈ వి ఎంలలో బి.యులు 174 , సి యు లు 930 , వివిపాట్ లు 224 యూనిట్లను బెల్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్, పొలిటికల్ ప్రతినిధుల ఆధ్వర్యంలో వాహనాల్లోనికి ఎక్కించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వాహనానికి ఇద్దరేసి పోలీస్ ఎస్కార్ట్ తో పాటు రెవిన్యూ ఉద్యోగి ని ఇంచార్జ్ గా పెట్టి వాహనాలను పంపించాలని, ఈ వి ఎం లను ఎక్కించినపుడు, దించునపుడు వీడియోగ్రఫీ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.ఓ ఎస్.డి. అనిత, ఎం.వి. ఆర్.డి.ఓ సూర్య కళ , తహసిల్దార్ ధర్మ రాజు, ఈ వి ఎం ల ఇంచార్జ్ ఉమాశంకర్, నెల్లిమర్ల మున్సిపల్ కమీషనర్ పి.బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల సంఘటనపై ఏబీవీపీ కార్యకర్తల ఆందోళన



నరసన్నపేట, జూలై 25, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం ఉర్లాం ప్రభుత్వ పాఠశాలలో ప్లస్ టు చదువుతున్న విద్యార్థినికి ముగ్గురు ఉపాధ్యాయులు లైంగికంగా వేధిస్తున్నారన్న సమాచారంతో టెక్కలి ఏబీవీపీ కార్యకర్తలు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులను సమాచారం అడగగా ఏబీవీపీ కార్యకర్తలతో ఉపాధ్యాయులు వాదులాట ఆడడం విడ్డూరంగా ఉందని ఏబీవీపీ కార్యకర్తలు, నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొన్న మురళి మాట్లాడుతూ మహిళా హెూం మినిస్టర్ ఉన్నటువంటి రాష్ట్రంలో ఇలాంటి లైంగిక వేధింపులు జరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని, రాజకీయ నాయకుల అండతో ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇటువంటి సంఘటనలకు పాల్పడి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెస్తున్నారని ఏబీవీపీ కార్యకర్తలు మండిపడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణ చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొన్న మురళి, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మదన్ కుమార్, జస్వంత్, సంతోష్, విశ్వనాథ్, గంగారావు, పాల్గొన్నారు.

## జైలును పరిశీలించిన న్యాయమూర్తి రమేష్




**అనకాపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి సబ్ జైల్ ను మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్, 11 వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రమేష్ గురువారం పరిశీలించారు. జైల్లోనీ ఖైదీలతో మాట్లాడి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన నిందితులకు ఉచిత న్యాయ సహాయ అవకాశం కల్పిస్తామన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జైల్లో సమస్యలు ఉంటే కోర్టు దృష్టికి తీసుకురావాలన్నారు. జైలు నుంచి బయటకు వెళ్ళాక చెడుకు దూరముగా వుండాలన్నారు. జైల్ సూపర్డెంట్ గణేష్ రెడ్డి, న్యాయ సహాయకులు సాయిరాం, రోజా, తులసి, ఎమ్ ఎల్ ఎస్ సి ప్రతినిధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో అరుదైన ఆర్థోపెడిక్ సర్జరీ

### డాక్టర్ అబ్దుల్ డి. ఖాన్



**ఆరిలోవ, జూలై 25, మేజర్‌న్యూస్:** ఆరిలోవ హెల్త్ సిటీలో గల అపోలో హాస్పిటల్స్ లో ప్రొఫెసర్ , హెచ్ ఓ డి డాక్టర్. అబ్దుల్ డి.ఖాన్ అరుదైన సున్నితమైన భుజం ఆర్థ్రోస్కోపీ శస్త్రచికిత్స నిర్వహించారు. 30 ఏళ్ల మగ రోగి భుజంలో నొప్పి బలహీనతతో 6 నెలల నుండి సంప్రదాయవాద చికిత్సకు స్పందించలేదు. అతని ఎంఆర్ఐ స్కాన్ రొటేటర్ కఫ్ చీలికను నిర్ధరించింది. డాక్టర్. ఖాన్ రొటేటర్ కఫ్ రిపేర్ చేసి, ఆ తర్వాత బయో ఇండక్టివ్ రీజెనెటెన్ ఇంప్లాంట్ నిచొప్పించారు. ఈ ఇంప్లాంట్ ఆవు అకిలెస్ స్నాయువు నుండి తీసుకోబడింది. స్టాండర్డ్ రిపేర్ తో పోలిస్తే నొప్పి తగ్గడానికి సాధారణ కార్యకలాపాలకు వేగంగా తిరిగి రావడానికి కూడా దారితీస్తుంది. ఈ రీజెనెటెన్ ఇంప్లాంట్ భవిష్యత్తులో రోటేటర్ కఫ్ చీలిక చికిత్సలో విప్లవాత్మక మార్పులు చేస్తుంది. రోగి బాగా కోలుకున్నాడు 24 గంటల్లోడిశ్చార్జ్ అయ్యాడు. మన ఏపీ రాష్ట్రంలో ఈ బయో ఇండక్టివ్ రీజెనెటెన్ ఇంప్లాంట్ నిఉపయోగించడం ఇదే తొలిసారి రోగి అతని కుటుంబం డాక్టర్. ఖాన్ అపోలో హాస్పిటల్స్ మేనేజ్ మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పరవాడ బాలుర పాఠశాలలో శిక్ష సప్తాహ్‌లో కార్యక్రమాలు



**పరవాడ, జూలై 25, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచుకోవాలని భిన్నత్వంలో ఏకత్వం అనే మన ప్రాథమిక సూత్రాన్ని అలవర్చుకునే విధంగా ఈ శిక్ష సప్తాహ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎలమంచిలి ఉప విద్యాశాఖాధికారి పి. అప్పారావు అన్నారు .గురువారం పరవాడ బాలుర పాఠశాలలో జరుగుతున్న శిక్ష సప్తాహ్ మూడవరోజు సాంస్కృతిక దినోత్సవం కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ అప్పారావు మాట్లాడుతూ వివిధ భాషలు ,మతాలు, సాంప్రదాయాలు, సంస్కృతులు కలిగిన భారతీయులు అందరూ ఒకటే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తో మూడవరోజు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు . పాఠశాలలో ఎన్సిసీ విద్యార్థులులకు శిక్షణ నిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అప్పలనాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు లేని 9 వాహనాల స్వాధీనం



**పరవాడ, జూలై 25, మేజర్‌న్యూస్:** కార్బన్ సెర్చ్ లో భాగంగా లంకెలపాలెం జేఎన్ఎం యు ఆర్ ఎం కాలనీలో స్థానిక సీఐ బాల సూర్యారావు ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు నిర్వహించగా సక్రమమైన రికార్డులు లేని తొమ్మిది వాహనాలను గుర్తించినట్లు తెలిపారు. సదరు వాహనాలకు సంబంధించిన రికార్డులు ఉన్నవారు తమ పోలీస్ స్టేషన్లు సంప్రదించి వాహనాలను తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నిరోధించేందుకు గానే పోలీస్ స్టేషన్ పరిధిలో కార్బన్ సెర్చ్ లను నిర్వహిస్తున్నామని అన్నారు. పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు, ఘటనలు జరిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నానని అన్నారు. శాంతి భద్రతలపరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని కోరుతున్నామని అన్నారు.

## విజయరామరాజుపేట మీదగా ప్రారంభమైన రాకపోకలు



**బుచ్చయ్యపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో విజయరామరాజుపేట దగ్గర బి.యన్ రోడ్లో కోల్పోయిన తాచేరు వంతెన పక్కన డైవర్షన్ బ్రిడ్జి ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ డైవర్షన్ బ్రిడ్జి గత వారం రోజుల గా కురుస్తున్న వర్షానికి వరద ప్రభావం ఎక్కువ అవ్వడంతో కోతకు గురైంది. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా ఈ మార్గం నుంచి వెళ్లే వాహనాలు గౌరీపట్నం మీదగా మళ్లించారు. ప్రస్తుతం ఈ డైవర్షన్ వంతెనకు అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం నుంచి విజయరామరాజుపేట మీదగా చోడవరం వెళ్లే వాహనాలు ఎదా విదంగా వెళుతున్నాయి.

# కల్తీమద్యంతో ప్రాణాలు కోల్పోతున్న యువత

### ముఖ్యమంత్రికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి



**భీమునిపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అని సొంత డిస్టరీలలో తయారు చేసిన కల్తీ మద్యం తాగి యువత ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయని దీనిపై ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చెపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడారు. ప్రజా సేవకోసం రాజకీయాల్లోకి వచ్చే నాయకులను చూసాము గాని, ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేసే పాలకులను జగన్మోహన్ రెడ్డి నుండే ప్రస్థానం మొదలయిందని అన్నారు. ఆస్తులు కూడబెట్టుకోవడమే ధ్యేయంగా కల్తీ మద్యం తయారీ కేంద్రాలను అనుచరగనంతో రెడీ చేసి ప్రజలమధ్యకు వదిలారని అన్నారు. మద్యంలో వాడిన అధికకణాలు ఉండే స్పిరిట్ కారణంగా యువత పూర్తిస్తాయి స్పృహ కోల్పోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. అంతే కాకుండా విచ్చలవిడిగా డ్రగ్స్, మత్తు పదార్థాలు వాడకం కూడా యువత ప్రాణాలు పోవడానికి కారణమని అన్నారు. తాగినమత్తులో ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. జగన్ రెడ్డి పుణ్యమా అని ప్రాణాలు కోల్పోతున్న యువత యొక్క తల్లిదండ్రుల కడుపుకోతకు, కుటుంబ సభ్యుల ఆర్తనాధాలకు జగన్ రెడ్డి బాద్యులు కావలసి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉండే ఏ రాజకీయ నాయకుడికి లేని దుర్భిద్ది జగన్ రెడ్డికి ఉందని ఆ ఫలితమే నేడు యువత ప్రాణాలు కోల్పోవడానికి కారణమని అన్నారు. దీనిపై కూటమి ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవచూపి కల్తీ మద్యంపై, డ్రగ్స్ నియంత్రణపై ఉక్కుపాదం మోపి పూర్తిస్థాయి దర్యాప్తు చేసి దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, వారు ఎంతటివారైనా వదిలిపెట్టొద్దని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

# కాలువలు కోతకు గురికాకుండా చూడాలి

### -జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ వెల్లడి
### -నీటి నిల్వల వివరాలు తెలియజేసిన డి ఈ ఈ రఘునాథనాయుడు



**గరుగుబిల్లి, జులై 25, మేజర్‌న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు మట్టి కట్టలతో పాటు, ప్రధాన కాలువలు కోతకు గురి కాకుండా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. సర్దార్ గౌతు లచ్చన్న తోట పల్లి బ్యారేజ్ ప్రాజెక్టు స్పిల్ వే రెగ్యులేటర్ , ఉల్లి భద్ర కుడి ప్రధాన కాలువ వద్ద నీటి ప్రవాహస్థాయిని గురువారం పరిశీలించారు. తోటపల్లి కుడి ప్రధాన కాలువ హెడ్ స్లూయిస్ వద్ద సాగునీరు విడుదల చేసే గేట్లు ను చూశారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు. తోటపల్లి ప్రాజెక్టు బ్యారేజీ వద్ద నీటినిల్వ స్థాయి, ప్రాజెక్ట్ కింద ఆయకట్టుకు అందు తున్న సాగునీరు, విస్తీర్ణం, మిగులు జలాల విడుదల, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద ముంపు గ్రామాలు, తదితర విషయాలపై ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తంగుడు రఘునాథనాయుడును అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాలువలకు ఇరువైపులా ఉండే బండలు వర్షాల వల్ల కోతకు గురి కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రాజెక్టులో పేరుకుపోయిన గుర్రపు డెక్క నివారణకు శాస్త్రీయ, సాంకేతిక శాశ్వత పరిష్కారం కనుగొనాలని సూచించారు. తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు కాలువల నిర్వహణ పక్కాగా చేపట్టాలన్నారు. తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు, కాలువల నిర్వహణకు లష్కర్ల కొరత ఉన్నందున శాశ్వత ప్రాతిపదికన నియమించాల్సి ఉందని, తోటపల్లి పిల్ల కాలువల త్రవ్వకం కోసం భూమి సేకరించాల్సిందని, ప్రధాన కుడి కాలువ శివారు భూములకు సాగునీటి కొరత లేకుండా సాఫీగా సరఫరా అయ్యేందుకు కుడిప్రధాన కాలువలను కొన్ని రీచ్ ల వద్ద సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి ఇంజనీరింగ్ అధికారులు తీసుకు వచ్చారు. సాగునీటి కాల్వ పనులకు సక్రమంగా నిధులు వినియోగానికి తగిన యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జల వనరుల శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ రఘునాథనాయుడు, జే ఈ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# భూమి కేటాయించాకే రైల్వే జోన్ పనులు

### -బడ్జెట్‌లో తూర్పు కోస్తా రైల్వే జోన్‌కు రూ.10,586 కోట్లు -వాల్తేరు డివిజన్ కూడా అందులో భాగమే-అమృత్ స్టేషన్ల కింద విశాఖపట్నం, దువ్వాడ, సింహాచలం, అనకాపల్లి, ఎలమంచిలి, అరకులోయ అభివృద్ధి -కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జీవీఎంసీ అధికారులు తగిన స్థలం కేటాయించాకే పనులు ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టంచేశారు. 2024-25కి సంబంధించిన రైల్వే బడ్జెట్‌పై ఆయన బుధవారం ఢిల్లీలో మాట్లాడారు. విశాఖ జిల్లా అధికారుల వల్లే జోన్ పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఈ బడ్జెట్‌లో తూర్పు కోస్తా రైల్వే జోన్ ఉన్న ఒడిశా రాష్ట్రానికి రూ.10,586 కోట్లు కేటాయించారు. వాల్తేరు డివిజన్ కూడా అందులో భాగమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.9,151 కోట్లు కేటాయించామని, 100 శాతం రైల్వే ట్రాకులను విద్యుద్దీకరణ చేశామన్నారు. గత పదేళ్లలో ఏపీలో ఏడాదికి సగటున 151 కి.మీ. చొప్పున కొత్త ట్రాకుల నిర్మాణం చేపట్టామన్నారు. భద్రత కోసం అనేక ప్రాంతాల్లో అండర్ పాస్‌వేలు, ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరిగిందన్నారు.

ఏపీలో రూ.73,743 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. విశాఖపట్నం జిల్లా వరకు చూసుకుంటే విశాఖపట్నం, దువ్వాడ, సింహాచలం, అనకాపల్లి, ఎలమంచిలి, అరకు రైల్వేస్టేషన్లను అమృత్ స్టేషన్ల కింద అభివృద్ధి చేస్తున్నామన్నారు.

## నాగులాపల్లి రుద్రభూమిని సర్వే చేసిన రెవెన్యూ యంత్రాంగం



**అనకాపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** నాగులాపల్లి రుద్రభూమి ని గురువారం మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది సర్వే నిర్వహించారు. నాగులాపల్లి రుద్ర భూమి ఆక్రమణకు గురి అయిందని, గ్రామానికి చెందిన నీలపల్లి మిర సింహ రాజు ఈనెల 22 న మండల తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. రుద్రభూమిని ఆనుకుని గ్రామానికి చెందిన వ్యక్తులు దీనిని ఆక్రమించుకున్నారని, ఈ భూమి విలువ సుమారు ఐదుకోట్ల రూపాయలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది వచ్చి రుద్రభూమిని సర్వే చేసారు.

## ఆర్డీవో పరిశీలన



**అనందపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో భీమిలి ఆర్డిఓ హుస్సేన్ గురువారం ,పలు గ్రామాల్లో పర్యటించారు అందులో భాగంగా ,ఎన్ జీఆర్ పురం రెవెన్యూ గ్రామం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొరకు కేటాయించిన స్థల పరిశీలన చేశారు అనంతరం గంభీరం గ్రామంలో సర్వేనెంబర్ 149 కు సంబంధించి వెబ్ బ్లాండ్ లో ఫ్లాట్ ఓనర్స్ దరఖాస్తు చేసుకున్న స్థలాలు పరిశీలించి, కుసులవాడ సర్వేనెంబర్ 55/6,7 వివాదాస్పద భూములు ఆర్డీవో లాగిన్ లో నమోదు అయినటువంటి వాటిని జాబితా నుండి తొలగించి వలసిందిగా దరఖాస్తుపై విచారణ నిమిత్తం స్థలాన్నిపరిశీలించారు కార్యక్రమంలో తాసిల్దార్ హేమంత్ కుమార్, మండల సర్వే రాజేష్, వీఆర్వో దేవరాజ్, విలేజ్ సర్వే దేవి నరేష్ రోహిత్ పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారుల పట్ల జవాబుదారీ తనం వహించాలి

### -రూరల్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ
### - ఎస్పీ ఎం.దీపిక పాటిల్



**అనకాపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి ఎం.దీపిక పాటిల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మమేకమై ఫిర్యాదుదారుల పట్ల జవాబుదారీతనం వహించాలని, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఎటువంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. దొంగతనాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు, రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తీవ్రమైన కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని, రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సమయంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ రావు, ఎస్సై తేజేశ్వరరావు, సిబ్బంది హాజరు ఉన్నారు.

# ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ

### విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులకు విశాఖ కలెక్టర్ హామీ

**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను తీసుకు వెళ్తామని విశాఖ కలెక్టర్ ఎం.ఎన్.హరీంధర ప్రసాద్ తెలిపారు. విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు గురువారం ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు జరిగిన వివిధ పరిణామాల్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. తమ సొసైటీలో సుమారు 800మందికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, 20ఏళ్లగా జర్నలిస్టులకు విశాఖలో ఇళ్ల స్థలాల కేటాయింపు జరగలేదని స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని ఆయన్ను కోరారు. సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తక్షణమే



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు తదుపరి కార్యాచరణ చేపడతానని స్పష్టం చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ గౌరవాధ్యక్షులు జి. జనార్ధన రావు, అధ్యక్షులు బి.రవికాంత్, సహాయ కార్యదర్శులు ఎస్.అనురాధ, ఎం.చిట్టిబాబు, బందరు శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొప్పన రమేష్, గౌరవ సలహాదారు ధవలేశ్వరం రవికుమార్, ఉపాధ్యక్షుడు కొయిలాడ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## 48వ వార్డులో రోడ్డు నిర్మాణం పనులు



**అక్కయ్యపాలెం, జూలై 25, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజవర్గం 48 వ వార్డు లో కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు చొరవతో పంచగ్రామా ల ప్రజలు ఊరట చెందడం జరుగుతుం దని కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఏర్పాటు చేసిన గుడ్ మార్నింగ్ ప్రోగ్రామ్ ని గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో రోడ్డు నిర్మాణం చేపట్టారు వచ్చిన పిర్యాదు మేరకు వార్డులో నిర్మాణం చేస్తున్న గంకల కవిత అప్పారావు నూతన రోడ్డు నిర్మాణ పనులను కార్మికులతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం నాడు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా పంచగ్రామలలో నూతన రోడ్డు నిర్మాణ పనులను రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రామాణాలను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డులో నేరుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యటన చేసి నూతన రోడ్డు నిర్మాణ పనులలో జాప్యం కలగకుండా చూడాలని,నాణ్యత విషయంలో రాజీ లేకుండా నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులను కోరారు.ఈ సందర్బంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన పిర్యాదు మేరకు పంచగ్రామాలు అయిన బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతంలో రోడ్డు మరమ్మతుల పట్ల వచ్చిన పిర్యాదు మేరకు పర్యటన చేసి జీవీఎంసీ కౌన్సిల్ లో చర్చించి రోడ్డు కేటాయించేలా కృషి చేయడం జరిగిందని ఈ సందర్బంగా గురువారం నాడు వార్డులో ఏకదాటిగా పర్యటన చేసి బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శివలింగ పురం,పల్నాటి కాలనీ ప్రాంతాలలో పర్యటన చేసి నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ఇందులో నూతన రోడ్డు నిర్మాణ పనులను రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రామాణాలను గ్రామస్తులతో కలిసి పరిశీలించడం జరుగుతుందని, పాదాచారు లకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగితాయాన్ని అన్నారు.ఈ సందర్భంగా రోడ్డు కాంట్రాక్టర్ తో గంకల కవిత అప్పారావు సంప్రదించి వీలైనంత త్వరగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



**ఆరిలోవ, జులై 25, మేజర్‌న్యూస్:** కొత్తగా నియమితులైన జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ ను 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. అనంతరం వార్డులో సమస్యలపై వివరించారు.

## 33వ వార్డులో సమస్యలు పరిష్కరించాలి

### జీవీఎంసీ కమిషనర్‌ను కోరిన విల్లూరి



**విశాఖపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ కమిషనర్‌గా భాధ్యతలు చేపట్టిన సంపత్ కుమార్‌కు తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి గురువారం కమిషనర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకం గా కలిసి పుష్ప గుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా జీవీఎంసీ 33 వ వార్డులో పలు సమస్యలు నెలకొన్నాయని వివరించారు. త్వరలో వార్డులో పర్యటించి త్రాగునీరు,వీధి దీపాలు,డ్రైనేజీ సమస్యలు తదితర అంశాలపై ద్రుష్టి సారించాలని కోరారు.అనంతరం చక్రవర్తి మాట్లాడుతూ సమర్థుడైన సంపత్ కుమార్ నేతృత్వంలో జీవీఎంసీ రూపురేఖలు మార్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేసారు.

## కలెక్టర్‌ని కలిసిన ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు



**బుచ్చయ్యపేట, జూలై 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కలెక్టర్ గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన విజయకృష్ణన్ ను గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఈఏ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బాబురావు, ఉపాధ్యక్షులు అనకాపల్లి నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు రమణ, పంచాయతీరాజ్ ఉద్యోగ సంఘం అధ్యక్షులు పి శివ, కార్యదర్శి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## సింహాద్రి ఎన్‌టిపిసిలో రాజభాష అమలకు అవార్డులు




**పరవాడ, జూలై 25, మేజర్‌న్యూస్:** రాజ భాష హిందీ అన్ని విభాగాల్లో అమలు చేసినందుకు సింహాద్రి ఎన్టీపీసీ కు అవార్డు లభించాయి .ఈ మేరకు గురువారం ఎన్ టి పి సి పి ఆర్ ఓ అఖిలేష్ తెలిపిన వివరాలను ఇలా ఉన్నాయి. విశాఖపట్నంలో టెల్కో ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలలో రాజభాష హిందీ అమలు తీరుపై సర్వే నిర్వహించి అన్ని డిపార్ట్మెంట్లోనూ పూర్తిస్థాయిలో రాజభాషను అమలు చేసినందుకు సింహాద్రి ఎన్టీపీసీ ని అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. విశాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో టెల్కో చైర్మన్ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ సిఎండి అతుల్ బట్ చేతుల మీదుగా సింహాద్రి ప్లాంట్ హెడ్ సంజయ్ కుమార్ సిన్హా అవార్డును అందుకున్నారని తెలిపారు. సింహాద్రి ఎన్ టి పి సి లో రాజభాషను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కృషిచేసిన పి ఆర్వో అఖిలేష్ కు కూడా అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో రాజ భాష అమలు పై పర్యవేక్షిస్తున్న బెంగళూరుకు చెందిన అనిబన్ కుమార్ బిశ్వాక్ పలువురు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులు ఎన్టిపిసి, స్టీల్ ప్లాంట్ ముఖ్య అధికారులు ఈ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను
# పర్యవేక్షించిన ఈఓపిఆర్‌డి చంద్రశేఖర్



**పాయకరావుపేట, జులై 25, మేజర్‌న్యూస్:** మండలంలోని పాల్తేరు, ఈదటం, పాల్మాన్ పేట గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను గురువారం ఈ.ఓ.పి.ఆర్.డి సిహెచ్. చంద్రశేఖర్ పర్యవేక్షించారు. ఈదటం లో ఏర్పాటు చేసిన ఒక్కరోజు ఆధార్ సేవలను, ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, శివాజీ, వరహాల బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

-ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమంలు
-భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం
-పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీశిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమంలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకడ హారతి, తదితర పూజా కార్యక్ర మాలు జరిగాయి. అదేవిధంగా శ్రీశిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్ఠాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురు దత్త హెూమం లను నిర్వహించారు. అదే విధంగా హెూమం లు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరు తాయని తెలిపారు. ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనువాస రావు శ్రీఅనగాదేవి సహిత జైగురు దత్త హెూమంలను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. హెూమంలు కార్యక్రమం లో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వ హించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాలకొండ, ఒడిస్సా, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద ములను అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కే కోటపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని
# సందర్శించిన జిల్లా రిజిస్టర్ జానకి దేవి



**కే కోటపాడు, జూన్ 25, మేజర్‌న్యూస్:** గురువారం కే కోటపాడు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని స్టాంప్స్ అండ్ ,రిజిస్ట్రేషన్ ,జిల్లా రిజిస్టర్ సిహెచ్ ,జానకి దేవి ,సందర్శించారు. కార్యాలయంలో ఫర్నిచర్ రికార్డులు భద్రపరిచే బీరువాలు కార్యాలయం బయట సీసీ కెమెరాలు ఏర్పాటు తదితరు వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 2023లో 20,వేలు డాక్యుమెంట్లు చేశామని ఈ సంవత్సరం 13,వేలు మాత్రమే చేయగలగమన్నారు. నాలుగు నెలల నుండి ఎన్నికలు మంచి ముహూర్తాలు లేకపోవడం తదితర కారణాలవల్ల రిజిస్ట్రేషన్లు తగ్గాయి అన్నారు. జిల్లాలో కే కోటపాడు నక్కపల్లి మాడుగుల సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వీటికి త్వరలో స్థలం సమకూర్చవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరామన్నారు. అలాగే మిగిలిన భవనాలు కూడా శిథిలావస్థలో ఉండటంతో పక్కా భవనాలకు నిధులు మంజూరు చేయాలని ఆమె తెలిపారు. జిల్లాలో లంకెలపాలెం ఎలమంచిలి తప్ప మిగిలిన కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు పూర్తిగా తగ్గు ముఖం పట్టాయని తెలిపారు. ఆమెతోపాటు స్థానిక సబ్ రిజిస్టర్ బంగారి వెంకటేశ్వరరావు సీనియర్ అసిస్టెంట్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 33/11 కేవీ చిట్టివలస సబ్ స్టేషన్ పరిధిలో
# మరమ్మత్తులు నిమిత్తం విద్యుత్ అంతరాయం

**తగరపువలస, జూలై 25, మేజర్‌న్యూస్:** 33/11కెవి చిట్టీవలస సబ్ స్టేషన్ పై మెంటెనెన్స్ వర్క్, చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 03.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాలకు నిలిపి వేయబడునని చిట్టివలస ఎ. ఈ. తెలిపారు. తగరపువలస మెయిన్ రోడ్, చిట్టీవలస, కొత్తపేట, సంతపేట, కొండపేట,బంగ్లామెట్ట, గణేష్ థియటర్ రోడ్,ఆదర్శనగర్, సప్తగిరి లేఅవుట్,జ్యూట్ మిల్లు క్వార్టర్స్ లైన్,రామన్నపేట, చిల్లపేట, జీరుపేట, పూళ్ళపేట, సంగీవలస, తాటిటూరు, టి. నగరపాలెం, మజ్జీవలస, సింగనబంద, లక్ష్మీపురం, విజయరాంపురం, నారాయణరాజుపేట గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగునని, కావున విద్యుత్ వినియోగ దారులు సహకరిం చవలసిందిగా ఆయన కోరారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన
# జిల్లా వ్యవసాయ అధికారి



**దుంబ్రిగుడ, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలో వాటిల్లిన పంట నష్టాలను జిల్లా వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి నందు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రమేష్ కుమార్ మండలంలో గురువారం పర్యటించారు. తూటంగి, లైగండ, అరమ పంచాయ తీల్లో సందర్శించి వరి, మొక్కజొన్న, వేరుసెనగ, అల్లం, కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 41ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిం దని, వర్షాలు తగ్గుముఖం పడితేనే పూర్తిస్థాయిలో పంట నష్టాలను అంచన వేయగలమని వార న్నారు. వర్షాల నేపథ్యంలో వరి పంట నాట్లు వేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పడితే వరినాట్లు వేసుకోవాలని వారు గిరిజన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని నీలవేణి, మండల ఉద్యానవన శాఖ అధికారిని శిరీష, సిబ్బంది, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి
# మొండి చెయ్యి భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ నిరసన ప్రదర్శన

**తగరపువలస, జూలై 25, మేజర్‌న్యూస్:** కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి మొండిచేయి చూపించిందని ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేట్ పరం చేసే ఉద్దేశంతోనే ఈ బడ్జెట్ కనబడుతుందని, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ కూడా కేంద్రం బడ్జెట్లో ఎటువంటి ప్రకటన చేయకపోవడం దురదృష్టకరం విశాఖ మెట్రో రైలు గతంలో తీసుకొస్తామని చెప్పిన వాగ్దానాలు ఏమయ్యాయని, బడ్జెట్లో స్కీం వర్కర్లకి అంగన్వాడి ఇతర రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు తక్కువ జరగటం ఆశ్చర్యంగా ఉందని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి రాష్ట్ర పురోగతికి బడ్జెట్లో ఎటువంటి గ్రాంట్లు గాని నిధులు గాని విడుదల చేయకపోవడం సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా విశాఖ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించి స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి తోడ్పడాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేసే ఉద్దేశం మానుకోవాలని మెట్రో రైలు వెంటనే ప్రారంభించాలని ఉత్తరాంధ్ర వెనుకబాటు జిల్లాలకు కేటాయించిన నిధులు విడుదల చేయాలని విశాఖ రైల్వే జోన్ వెంటనే ప్రకటించాలని, రాష్ట్రానికి మరెన్నో



నిధులు కేటాయించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని సిపిఎం పార్టీ గా డిమాండ్ చేస్తున్నామని ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రవ్వ నర్సింగరావు, సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడు, నీలాటి రాము, పెంట్రాజు, రేసు నరసింహారావు, ఈశ్వరరావు, పంపాను సూర్యనారాయణ, అచ్చారావు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం



**మర్రిపాలెం, జూలై 25, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ, బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో బి.ఎన్.ఆర్ భవన్ నుండి దేవేంద్ర నగర్, రెడ్డి కంచరపాలెం, మీదుగా రైతు బజారు వరకు ప్రదర్శన, అనంతరం సభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ

### సి.పి.ఎం జోన్ కార్యదర్శి బొట్ట ఈశ్వరమ్మ

మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కూడా కార్పొరేట్ సంస్థలకు వరాలు, సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి భారాలు మోపే విధంగానే ఉన్నాయని, విశాఖ ఉక్కు కు ఆర్థిక సహకారం చేస్తారని కార్మికులు వేయి కాళ్లతో ఎదురు చూసారని అయితే ఈ బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అమరావతి కి 15,000 కోట్లు కేటాయించడం అబద్ధమని, అప్పు తెచ్చుకోవటానికి హామీగా ఉంటామని మాత్రమే చెప్పారని అన్నారు. అయితే మీడియా వాస్తవాలు చెప్పకుండా ప్రజలను ప్రక్కదారి పట్టిస్తున్నాయన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా గాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి కావలసిన నిధులు గురించి గాని, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, ఉత్తరాంధ్రకి ప్రత్యేక నిధులు గాని కేటాయించలేదు. ఈ బడ్జెట్ ను సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీజోన్ నాయకులు ఓ. అప్పారావు, ఎం.ఈశ్వరరావు, బి.సింహాచలం, బమ్మిడి అప్పారావు, డి.పైడిరాజు, ఎస్. శ్రీను, కె.శంకర్, ఎస్.అప్పలరాజు, కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు వెళ్లే రహదారిని మెరుగుపరచాలి

-పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురౌతున్న అన్నదాతలు
-అధికారులు స్పందించి రహదారిని మెరుగుపరచాలి

**గరుగుబిల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** పంట పొలాలకు వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో మరమ్మ తులకు గురవడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడంలేదు. రహదారి మరమ్మతులు కారణంగా పంట పొలాల నుంచి రైతులు పండించిన వ్యవసాయ ఉత్ప త్తులను తెచ్చుకునేందుకు ఇబ్బం దులకు గురవుతున్నారు. మండల పరిధిలోని నందివానివలస గ్రామం నుంచి పంట పొలాలకు వెళ్లేందుకు తామరచెరువు రహదారితో, పాటు ఊరచెరువు రహదారి మర మ్మతులకు గురవడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారి మరమ్మతులకు గురైన విషయంను పలుమార్లు ప్రజా ప్రతినిధులకు సంబంధిత అధి కారులకు తెలియ జేసినప్పటికీ చర్యలు శూన్యమని నందివాని వలస, సింగనాపురం, గదబవలస, గ్రామాల కు చెందిన పలువురు తెలిపారు. రైతులకు ఎంతో ఉప యోగమైన రహదారి విషయంపై అధికారులు స్పందించడం లేదని పేర్కొంటున్నా రు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు పట్టించుకుని రైతులు ఇబ్బందులకు గురవు తున్న దృష్ట్యా రహదారిని మర మ్మత్తులు చేసేందుకు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# శాఖ గ్రంథాలయంలో బెస్ట్ ఆఫ్ లక్ ఇండియా కార్యక్రమం

### క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సంతకాలు సేకరించిన గ్రంథాలయ అధికారి దమయంతి




**నర్సీపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ఒలింపిక్స్ లో భారత తరుపున పాల్గొను క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించాలని కోరుతూ గురువారం నర్సీపట్నం శాఖాగ్రంథాలయం నందు బెస్ట్ ఆఫ్ లాక్ ఇండియా కార్యక్రమం నిర్యాహించారు. రేపటినుండి జరగనున్న ఒలింపిక్స్ క్రీడలలో పాల్గొనుచున్న మనదేశ క్రీడాకారులకు సంతకాల సేకరణతో శుభాకాంక్షలు తెలియచేయు కార్యక్రమంను గ్రంధాలయధికారిని పి. దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ గౌరవ శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు శుభాకాంక్షలు తెలుపుతూ ఇచ్చిన అభినందన పత్రము ప్రదర్శించారు. ఒలింపిక్స్ క్రీడాకారులను అభినందిస్తూ సంతకాల సేకరించే కార్యక్రమాలో నర్సీపట్నం పట్టణ ఎస్ఐ సుధాకర్ గారు, ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ ఎస్ .శౌరిబాబు, నర్సీపట్నం ఎంఈఓ నాగేంద్ర, నాతవరం ఎంఈఓ వరహాలబాబు, యలమంద మాస్టరు (విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు ), శ్రీరామరాజు (విశ్రాంత ఎండిఓ నర్సీపట్నం), రాష్ట్ర ఉత్తమ వ్యాయామ అవార్డు గ్రహీత పి. ప్రభాకర్, విశ్రాంత గ్రంధాలయధికారులు జి .మురళీకృష్ణ , కె. త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మన క్రీడాకారులు విజయంతో తిరిగిరావాలని కోరారు. నాగేంద్ర ఎంఈఓ మాట్లాడుతూ గత ఒలింపిక్స్ కన్న ఎక్కువ పతకాలతో రావాలని తెలిపారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. పి. ప్రభాకర్ ఒలింపిక్స్ లో ఇచ్చే పతకాల ప్రాముఖ్యత వివరించి, ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొనుచున్న జ్యోతి. ఎర్రాజీ, దండి. జ్యోతికశ్రీ వీరు మంచి ప్రతిభను కనబరచి పతకాలతో రావాలని కోరారు. కె. త్రిమూర్తులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం గ్రంధాలయంలో నిర్వహించడం విశేషమని కొనియాడారు.ప్రధానోపాధ్యాయులు ఎ .శేఖర్,నారాయణమూర్తి, ఆర్. శ్రీనివాస్, ఆర్ .వి రమణ), మరియు నర్సీపట్నం నియోజకవర్గం వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.వచ్చిన అతిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠకులు, యువతీయువకులు అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పైన సంతకాలు చేసి క్రీడాకారులందరు విజయంతో రావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను .మురళీకృష్ణ అధ్యక్షత వహించి నడిపించారు. ఈ సందర్భంగా జాతీయ సివిల్ సర్వీసెస్ గేమ్స్‌లో వెండి పతకం సాధించిన జడ్పీహెచ్ఎస్ చింతపల్లి , వ్యాయామ ఉపాధ్యాయిని జి.. దేవి ని ఘనంగా సన్మానించడమైనది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరై జయప్రదం చేసిన అందరికీ గ్రంధాలయధికారిణి దమయంతి కృతజ్ఞతలు తెలిపారు.

# ఇసుక, కాంక్రీట్ కొరత సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు ఇసుక యార్డ్లో అక్రమాలుపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి

**నర్సీపట్నం, జులై 25, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరత తీవ్రంగా ఉందని దానిని వెంటనే పరిష్కరించాలని అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్వర్యంలో గురువారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయం గేటు ముందు కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ గత నలభై రోజులుగా ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరతతో నర్సీపట్నంలో నిర్మాణ పనులు మందగించాయన్నారు. దీంతో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నర్సీపట్నం ఇసుక యార్డులో ఇసుక అక్రమాలు జరిగాయని, విచారణ జరిపి నిర్ధారించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అదికార్లను అదేశించినా నేటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో యార్డులో ఇసుక ఉన్నా నర్సీపట్నం ప్రాంతంలో నిర్మాణదారులు తీవ్రమైన ఇసుక కొరతను ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే




కాంక్రీట్ మెటల్ సరఫరా కూడా అగిపోయిందన్నారు. దీంతో నిర్మాణాలు నిలిచిపోయి, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కావున ఆర్డీవో తక్షణమే స్పందించి ఇసుక, కాంక్రీట్ మెటల్ కొరతను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కె. రామకృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.సత్తిబాబు, డి.శివ, గోవింద్, పెంటేష్, బద్రం, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పోరాటానికి టిడిపి నాయకులు సంఘీభావం

**మధురవాడ, జులై 25, మేజర్‌న్యూస్:** భూములు కోల్పోయిన రైతుల పోరాట శిభిరం గురువారం కొనసాగింది. ఈ శిబిరంలో స్థానిక టిడిపి నాయకులు గరే గురునాథ్,రెడ్డి సత్యనారాయణ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. విశాఖ జిల్లా పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు గారె గురునాథ్ మాట్లాడుతూ 2014 లో అప్పటి టిడిపి హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సినీ మా ఇండస్ట్రీస్ వారు బక్కన్నపాలెం , రెవాళ్ళ పాలెం, కొమ్మాది రైతుల వద్ద భూములు తీసుకొని



హుదూద్ ఇళ్ల నిర్మాణలను చేపట్టిందన్నారు. వాటిని గత వైసిపి ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతులకు ఏటువంటి నష్టపరిహారం చెల్లించకుండా వారిని అధోగతి పాలు చేశారని ఆయన అన్నారు. భూములు కోల్పోయిన స్థానిక రైతులకు న్యాయం చేయకుండా గత వైసిపి ప్రభుత్వం ఎక్కడో ఉన్న ఉత్తర నియోజక వర్గంలో ఉన్న వారికి ఇల్లు మంజూరు చెయ్యడం దుర్మార్గపు చర్యలు అని మండి పడ్డారు. ఇప్పటికే భూములు కోల్పోయిన రైతుల సమస్యను స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వద్దకు తీసుకొని వెళ్ళమని దీనిపై ఆయన స్పందించి రైతులకు తగిన న్యాయ్యని అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఎం ఆర్ పి నాయకులు ఎం రమణ మాట్లాడుతూ న్యాయంగా తమకు రావాల్సిన నష్టపరిహారం కోసం రైతులు పోరాడుతున్నారని తెలియజేశారు. వివిధ సందర్భాలలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. రైతులకు ఇస్తామన్న ఇల్లు ఇవ్వకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లులు ఇచ్చీ న్యాయం చేసేవరకు పోరాటం ఆగదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కొప్పాక రామ కృష్ణ, కొరగంజి సూరిబాబు,కొల్లి బాబ్జీ,వెంకట రమణ,బి పోతురాజు,కే వి పీ ఎస్ నాయకులు ఎస్ పైబిరాజు, కే నాగరాజు,ఎస్ పైడితల్లి,ఎస్ దేవుడు,ఎస్ రాజు, అచ్చన్న,యు అరుణ,సిపిఎం నాయకులు డి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

-ఎంఈఓ నాగభూషణరావు వెల్లడి
-పాల్గొన్న ఉపాధ్యాయులు రామ్మోహనరావు తదితరులు



**గరుగుబిల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం భోజనం పెట్టాల్సి ఉందని మండల విద్యాశాఖాధికారి నగిరెడ్డి నాగ భూషణరావు అన్నారు. మండల పరిధిలోని చిలకాం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలును గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించి రుచి చూశారు. అనంత రం ఎం ఈ ఓ నాగభూషణరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు మెనూ అమలు చేయాల్సిందేనని పేర్కొన్నారు. విద్యార్థులకు రోజువారి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం భోజనం వండిపెట్టాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు సూచించారు. ఈపరిశీలనలో ఉపాధ్యాయులు కంచుమోజు రామ్మోహనరావు, మర్రాపు మహేష్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచి
# నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి



**పాయకరావుపేట, జులై 25, మేజర్‌న్యూస్:** శ్రీ ప్రకాష్ లో జరిగిన స్కూలు కెప్టెన్ మరియు హౌస్ కెప్టెన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 13 ఆంధ్రా ఎన్.సి.సి. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్ హాజరయ్యారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని 13వ ఆంధ్రా ఎన్.సి.సి. బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్ పేర్కొన్నారు. చదువుకునే వయస్సు లో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని తెలిపారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరి భవిష్యత్తుకు వారే మార్గదర్శ కులు కావాలని అన్నారు. విద్యార్థి దశలో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తే భవిష్యత్తు లో ఎవరికీ జవాబుదారిగా ఉండాల్సిన అవసరంలేదన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ద్వారా ముఖ్య అతిథి గౌరవ వందనాన్ని స్వీకరించి నాయకులుగా ఎంపికైన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటిక ఆక్రమణపై ఫిర్యాదు



**దేవరాపల్లి, జూలై 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని దళితుల స్మశాన వాటికను స్థానికులు ఆక్రమించి సాగు చేస్తున్నారని స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం, ఎస్సీ కాలనీ పెద్దలు ఆరోపించారు. ఈ మేరకు తహసిల్దార్ జి. లక్ష్మీనారాయణకు గురువారం ఫిర్యాదు చేశారు. దళితుల స్మశాన వాటిక దేవరాపల్లి రెవెన్యూ పరిధిలోని 274/1 లో 4 ఎకరాల 64 సెంట్లు విస్తీర్ణం ఉంది. అందులో కొంతమంది ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయడంతో ఈ విషయాన్ని గుర్తించిన అంబేద్కర్ యూత్ సంఘ సభ్యులు తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై తహసిల్దార్ తక్షణమే స్పందిస్తూ వెంటనే స్మశాన వాటికను సర్వే చేయించి దళితులకు అప్పగించాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. సర్వేయర్ నాయుడు, వీఆర్వో బి. నాగేశ్వరరావు సర్వే జరిపి అందులో 61 సెంట్లు భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించి, సరిహద్దులు వేసి దళితులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సొసైటీ ముసుగులో భూ.. రాబందులు!

## ప్రభుత్వ భూమికి రెక్కలు వచ్చే

**మధురవాడ, జులై 25, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతం మధురవాడ. ఈ ప్రాంతంలో గజం స్థలం కొనాలంటే ఆలోచించే పరిస్థితి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరబాద్ సమీపంలో గచ్చిబౌలి తర్వాత ఏపీలో అంత ప్రాముఖ్యత ఉన్న ప్రాంతం మధురవాడ అనీ పాలకులే చెబుతున్నారు. ఇక్కడ భూములకు రెక్కలు వచ్చిన తర్వాత లేఅవుట్లు సొసైటీలు పేరు చెప్పుకొని చాలా మంది ముందుకొస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో పాగా వేసేందుకు గుంపులుగా అవినీతి గెద్దలు రెక్కల విడిచి ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. కృష్ణానగర్ లేఅవుట్ ప్రభుత్వ భూమిలో ఉన్న న్యాయస్థానాలను అఫిడవిట్ అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే మధురవాడ హుడా రోడ్డు లో రమ్య ప్యారడైజ్ పక్కన ఒక రేకుల షెడ్డు నిర్మాణం గురించి రెవెన్యూ సిబ్బందిని వివరణ అడగగా అది ప్రభుత్వ భూమిని త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పి దృతరాష్ట్రుడు పాత్ర పోషిస్తున్నారు. ఒక పేదవాడు ముప్పై గజాల స్థలంలో ఒక పూరి గుడిసె నిర్మించుకుంటే హడావిడి చేసే రెవిన్యూ సిబ్బంది ఇప్పుడు ఈ అక్రమ షెడ్ కి చర్యలుఎందుకు తీసుకోవడం లేదో ఆ భగవంతుడికి ప్రశ్నలా మారింది. ఈ లేఔట్ కు సంబంధించి వి ఎం ఆర్ డిఎలాంటి అనుమతులు లేవని లేఔట్ లో కనీసం 40 అడుగుల రోడ్డు ఓపెన్ ప్లేస్ ఉంటేనే లేఔట్ ఎల్.పి నెంబర్ వస్తుందని ఆ సొసైటీ వారికి తెలియక పోవడం ఎన్నో డాలర్ల ప్రశ్న . కనీసం ఆ లేఔట్ లో ఎన్ని ఫ్లాట్లు ఉన్నాయి గవర్నమెంట్ ల్యాండ్ ఎంత ఉంది అని గవర్నమెంట్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## బోడమెట్టపాలెంలో
# జాతీయ జలజీవన్ మిషన్ బృందం



**భీమునిపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, బోడమెట్టపాలెం గ్రామంలో జాతీయ జలజీవన్ మిషన్ బృందం గురువారం పర్యటించారు. ప్రజలతో సమావేశమై గతంలో గ్రామంలోని అమలు చేసిన జల జీవన్ కమిషన్ పథకాలు పరిశీలించారు. ఆయా పథకాలపై ప్రజలు అభిప్రాయాన్ని తెలుసుకు న్నారు. ఎఫ్. టి. కె. మెంబెర్స్ అయిన ఐదుగురు మహిళలతో నాణ్యత శుద్ధి పరీక్షలు చేయించారు. డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ పుల్లయ్య, బోడమెట్టపాలెం గ్రామ సర్పంచ్ ముద్దాడ అప్పయమ్మ, భీమునిపట్నం ఈ.వో.పి ఆర్. డి. జి. అప్పలరాజు, ఆర్. డబ్ల్యూ. ఎస్. ఏ. ఈ. ఎన్. భాస్కర్,పంచాయితీ కార్యదర్శి డి. రఘునాథబాబు, బి. ప్రియాంక, జనసేన మండల సెక్రటరీ పడగల గురునా యుడు, బోడమేట్టపాలెం జనసేన పార్టీ అధ్యక్షులు వారధి అప్పలనాయుడు మరియు ముద్దాడ సురప్పాడు పి. బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

### జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మడక



రామభద్రపురం, జూలై 25, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్య పడుతుందని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు అన్నారు. గురువారం బూసాయవలసలో ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి,సౌభాగ్యం,సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. గత ఐదు సంవత్సరాలు వైయస్సార్సీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కేంద్రం నుంచి రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా నిధులు తెచ్చుకోలేకపోయారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు స్వీకరించిన 45 రోజుల్లోనే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లోరాష్ట్రానికి అధిక నిధులు తెచ్చుకోగలిగారన్నారు. అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు,విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి 628 కోట్ల, విశాఖ చెన్నై కారిడార్ తో పాటు రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఏడు జిల్లాలకు నిధులు తెప్పించుకోవడంలో చంద్రబాబు నాయుడు విజయం సాధించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కూడా నిధులు కేటాయింపు హామీ ఇవ్వడం గర్వకారణం అన్నారు. తొలి దశలో ఇన్ని వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి రావు పాల్గొన్నారు.

## తెంటు వలసలో గ్రామ సందర్శన



బాడంగి, జూలై 25, మేజర్‌న్యూస్: మండలంలోని తెంటు వలస గ్రామంలో మండల ప్రత్యేక అధికారి సూర్యచంద్రరావు ఆధ్వర్యంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం ను నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ కేంద్రాలు పరిశీలించారు విద్యార్థుల మధ్యాహ్న భోజనమును రుచి చూసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు గ్రామంలో గ్రామ సభను నిర్వహించి గ్రామాల్లోసమస్యలు పరిష్కారం కోసమే ఈ గ్రామ సభలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు జడ్పిటిసి రామారావు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తెంటు రవి బాబు గ్రామ సర్పంచు తెంటు చిరంజీవి రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు పెంపే లక్ష్యం

### మండల జనసేన సమన్వయకర్త జలపారి శివ వెల్లడి



పూసపాటిరేగ, జూలై 25, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెంపే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మండల జనసేన కన్వీనర్ జలపారి శివ అన్నారు. పార్టీ సభ్యత్వాలకు గడువు ఇంకా మూడు రోజులే ఉన్నందున గ్రామాల్లో అత్యధిక మంది సభ్యత్వాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్నందువలన పలు ప్రయోజనాలు ఉంటాయన్న విశ్వాసాన్ని కూడా వివరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మరణిస్తే రూ. 5 లక్షలు, ప్రమాదానికి గురైన వ్యక్తి కి రూ. 50,000, శాశ్వత అంగవైకల్యం చెందిన వ్యక్తికి రూ. 5 లక్షలు బీమా పరిహారం వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ఉన్న జన సైనికులకు తర్ఫీదు ఇచ్చినట్లు శివ స్పష్టం చేశారు.

## ప్రతి ఒక్కరూ కంటిపై దృష్టి పెట్టండి

### కంటే వైద్య శిబిరంలో డాక్టర్ వెంకటేష్ వెల్లడి



తెర్లాం, జూలై 25, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తమకంటిని జాగ్రత్తగా కాపాడుకొని ప్రపంచ వెలుగుల కోసం కంటి జాగ్రత్తలు తీసుకోవాలని పెరుమాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సామంతల వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా విశాఖ కంటి ఆసుపత్రి వారు సౌజన్యంతో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని కంటి రోగులు సద్విని చేసుకోవాలన్నారు. డాక్టర్ ముప్పాల మనోజ్ఞ రమణి విశాఖ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి రోగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 34 మంది కంటి చికిత్సలుకు హాజరు కాగా 9మంది ఆపరేషన్లకు ఎంపికైనట్టు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల నుంచి బయటపడాలంటే ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ముందు పరిసరాలు పరిశుభ్రత చేసుకొని మనుగడ సాగించాలని ఆయన కోరారు. ప్రస్తుత సీజన్లో వైరల్ మలేరియా టైఫాయిడ్ డయేరియా వంటి వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని అందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు సీజనల్ వ్యాధుల పట్ల పలు రకాల సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆప్తలిక్ అధికారి వసంతరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది కంటి రోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో

### విద్యుత్ సరఫరాకు అంతరాయం




రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్: మండలంలో తట్టబంద విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఏపీ ట్రాన్స్ కో నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామకృష్ణారావు, స్థానిక ఏ ఈ నందన్‌లు తెలిపారు. సబ్ స్టేషన్‌లో వార్షిక మరమ్మత్తు పనులు నిర్వహించాల్సి ఉన్నందున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు తట్టబంద, తోటకూర పాలెం, గుడ్డి ప, గొంప, గొర్లె పాలెం తదితర గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

## మోడల్ స్కూల్లో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్: మండలంలో మారుపాక మోడల్ స్కూల్‌లో గురువారం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాతీయ విద్యా విధానం నాలుగవ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 22 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో సాంస్కృతిక దినోత్సవం నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నటన ను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శాస్త్రీయ సినిమా పాటలకు సంబంధించిన నృత్యాలను విద్యార్థులు ప్రదర్శించారు.

## మంచి పౌష్టికహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా ఆర్. బి. ఎస్. కె. కోఆర్డినేటర్ డా ' సుబ్రహ్మణ్యం



కొత్తవలస, జూలై 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గల వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డా " బి. ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ని సందర్శించి, స్కూల్ విద్యార్థిని లకు ఆరోగ్యం పై ఆరా తీశారు. ఈ వర్షా కాల సీజన్లో జ్వరాలు, వాంతులు, విరోచనాలు రాకుండా స్కూల్, హాస్టల్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. ఇంటర్ విద్యార్థులు కి యుక్త వయస్సు లో తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికహారం, మంచి అలవాట్లు, రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహనా కల్పించారు. ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, రాగి మాల్ట్, తీసుకుంటే రక్తహీనత రాదని, ప్రతీ గురువారం ఐరన్ం ఫోలిక్ మాత్రలు వేసుకోవాలని, ప్రతీ ఆరు నెలలు కొకసారి కడుపులో నులిపురుగులు నివారణకి ఆల్బండాజోలు మాత్రలు వేసుకోవాలని తెలిపారు. అందరూ హీమోగ్లోబిన్ శాతం పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆహారపు అలవాట్లు, జీవన శైలి, మార్చుకోవాలని తెలిపారు. జంక్ ఫుడ్స్ తినరాదని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస దేవి, పీహెచ్సి ఈ. ఓ. నరసింహారావు, హెచ్. వి. పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ. ఎన్. ఎమ్. దీప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 17 ఏళ్ల తర్వాత కాలిపోయిన కార్మికులకు న్యాయం

### - 4 గురు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.13,50000 పరిహారం - ఇది ఎంసీయూ కార్మిక విజయం

### అంటున్న అప్పలరాజు - ఎంసీయూ ఆధ్వర్యంలో యాజమాన్యం సమక్షంలో బాధితులకు చెక్కులు పంపిణీ



పూసపాటిరేగ, జూలై 25, మేజర్‌న్యూస్: మైలాన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ( ఎం సి యు )17 ఏళ్ల కిందట మైలాన్ పరిశ్రమలో కాలిపోయిన నలుగురు కార్మికుల పక్షాన పోరాడి భారీ నష్టపరిహారం అందే విధంగా విజయం సాధించారు. 2007 వ సంవత్సరంలో మైలాన్ పరిశ్రమలో 4గురు ఒప్పంద కార్మికులు ప్రమాదవశాత్తు కాలిపోవడంతో చికిత్స పొందుతూ బయటపడ్డారు. మీరులో చాలావరకు కాలిపోవడంతో అంగవైకల్యంగా మారిపోయారు. వీరి మీదే వారి కుటుంబాలు ఆధారపడడంతో ఆర్థికంగా వాళ్ళు పలు ఇబ్బందులు కూడా పడ్డారు. దీనితో మైలాన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో కాలిపోయిన కార్మికుల హార్దిక పరిస్థితి బాగోకపోవడంతో కార్మికుల పక్షాన పరిశ్రమ యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పోరాడారు. ఎంసీయూ పోరాట ఫలితంగా బాధిత కాలిపోయిన ఒక్కో కార్మికునికి రూ. 13,50,000 లు చొప్పున పరిశ్రమ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ ఎం రావు సమక్షంలో యూనియన్ అధ్యక్షులు నల్ల అప్పలరాజు చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంసీయూ అధ్యక్షులు నల్ల అప్పలరాజు మాట్లాడుతూ కార్మిక చరిత్రలో మరిచిపోనిది ఈ విజయం అన్నారు. గతంలో ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోతేనే కార్మికు కుటుంబాలకు పరిహారం అందలేదని, అయితే కాలిపోయిన కార్మికులకు భారీగా పరిహారం అందించే విధంగా కార్మికుల పక్షాన పోరాడి విజయం సాధించడం చరిత్రలో మరిచిపోలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ధోని, ఉపాధ్యక్షులు సంతోష్, కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస అవసరాలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యం

### -వివిధ శాఖల అధికారులతో చర్చిస్తున్న ప్రత్యేక అధికారిని

### -అపరిశుభ్రంగా ఉన్న ఈసీ వసతి గృహం పై ప్రత్యేక అధికారిని శాంత కుమారి ఆగ్రహం



పూసపాటిరేగ, జూలై 25, మేజర్‌న్యూస్: గ్రామాల్లో పేరు కుపోయిన కనీస సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే లక్ష్య మని మండల ప్రత్యేక అధికారిని శాంత కుమారి అన్నారు. మండల కేంద్రమైన పూసపాటిరేగలో గ్రామ సందర్శన కార్యక్రమం మండల ప్రత్యేక అధికారిని శాంత కుమారి ఆధ్వర్యంలో గురువారం జరిగింది. స్థానిక సచివాలయంలో ముందుగా వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక అధికారిని శాంతి కుమారి సమీక్షను నిర్వహించారు. ముఖ్యంగా పేరుకుపోయిన పారిశుధ్యంతోపాటు జాతీయ రహదారి సమస్యను కూడా ప్రత్యేక అధికారిని శాంతి కుమారి దృష్టికి అధికారులు తీసుకువెళ్లారు. అనంతరం స్థానిక బీసీ వసతి గృహాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారిని శాంతి కుమారి వసతి గృహం పరిసరాలు, వంటకాలు బాగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత్రలు కడగకుండానే వంటలు చేయడం బాయిల్ చేసే నీరులో నలతలతోపాటు పురుగులు ఉండడంతో వసతుగృహం వార్డెన్ శరన్మయి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు బాధ్యుడైనా కుక్కు జనార్ధన పై సస్పెండ్ చేస్తానంటూ హెచ్చరించారు. వసతి గృహంలో ఉన్న మరుగుదొడ్లు కూడా అపరిశుభ్రంగా ఉండడంతో ప్రత్యేక అధికారిని శాంతి కుమారి వతెంత సహనం వ్యక్తం చేశారు. వసతి గృహానికి చెందిన మురుగునీరు కూడా పక్కన ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోకి నిల్వలు ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోవాలంటూ పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు స్థానిక పిహెచ్సి ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు,ప్రవల్లిక, ఎంపీడీవో రాధిక, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ సీతారాం, జనసేన మండల కన్వీనర్ జలపారి శివ, మండల తెదేపా అధ్యక్షులు మహంతి శంకరరావు,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశువులకు ముద్ద చర్మ వ్యాధినివారణ టీకాలు తప్పని సరి

### కురుడు పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్



కోటబొమ్మాళి, జూలై 25, మేజర్‌న్యూస్: సీజన్ వారీగా వర్షాకాలంలో పశువులకు సోకే ముద్ద చర్మ (లంపీ స్కిన్) వ్యాధి నివారణ టీకాలు పాడిరైతులు తప్పని సరిగా వేయించాలని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం తిలారు పశువైద్యాధికారి ఎం.ప్రజ్ఞచైతన్యతో కలిసి కురుడు, బావజీపేట, యరకయ్యపేట, తులసిపేట, రేగులపాడు, కొత్తపేట, రామమూర్తిపేట గ్రామాలలో ఉచితంగా 648 పశువులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ టీకాలు 4 మసాలు వయసు పైబడిన దూడలు నుండి అన్ని వయస్సుల వాటికి వేసుకోవచ్చునని, అలాగే చూడితోనున్న పశువులకు కూడా వేసుకోవచ్చునన్నారు. ఈ వ్యాధి పై ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ టీకాలు వేయించు కోవాలని, ఇవి వేయటం వలన పశువులలో వచ్చే ముద్ద చర్మ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ టీకాలతోపాటు నట్టల నివారణ మందులు కూడా క్రమ పద్దతిలో వేయటం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఈ వ్యాధి బారిన పడకుండా కాపాడావచ్చునన్నారు. లంపీ స్కిన్ వ్యాధి వ్యాప్తి బాహ్యపరాన్న జీవుల్కైన ఈగలు, దోమలు మరియు కొణుసులు వంటి కీటకాల వలన వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి వచ్చిన పశువుల్లో తీవ్రమైన జ్వరం, చర్మం మీద కణతలు రావడం, కణతలు పగలి రక్తం కారటం, కాళ్ళ వాపులు రావడం జరుగుతుందని, వీటితో పాటు అలిక, చర్మం కాలినట్టు అవ్వటం, చర్మం అట్టకట్టి ఉడిపోవడం, ఎక్కువగా చిన్న దూడలు ఈ వ్యాధి సోకటం వలన చనిపోవటానికి అవకాశం ఉందని కావున ముందుగానే తగు జాగ్రత్త వహించి టీకాలు వేసుకోవాలి పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె. ముకుందరావు, సంతోష్, రోహిత్, పశుసంవర్ధక సహాయకులు కె. వెంకటేష్, జే.శంకర్, కె.పద్మ, మరియు సిబ్బంది కె. ధర్మారావు, పి. నారాయణలు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో దోమల నిర్మూలనకు ఫాగింగ్



అరకులోయ, జూలై 25, మేజర్‌న్యూస్: అరకులోయ పర్యాటక కేంద్రంలో దోమలను నివారించేందుకు ఫాగింగ్ చేసినట్టు పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యనిర్వహణాధికారి పి.రాజ్ కుమార్ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ దోమల వల్ల స్థానికులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు గుర్తించి ఫాగింగ్ చేశామన్నారు. దోమల బారిన పడుతున్న అనేకమంది జ్వరాలకు గురై ఆసుపత్రిపాలవుతున్నారని, ఈ మేరకు దోమలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు ఆయన చెప్పారు. నీటి నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెందుతాయని భావించి ఆ ప్రాంతాల్లో దోమల నివారణ మందులను పిచికారి చేయించినట్టు ఆయన తెలిపారు. మురుగు కాలువలు, లోతట్టు ప్రాంతాలు, టైర్లు తదితర ప్రాంతాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్టు ఆయన చెప్పారు. మురుగునీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెందుతాయన్న ఉద్దేశంతో ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న మొరుగునీటిని తొలగిస్తున్నామన్నారు. అదేవిధంగా అరకులోయ మండల కేంద్రంలో, గిరిజన గ్రామాలలో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకులను సైతం ప్రతిరోజు శుభ్రపరుస్తున్నట్టు ఆయన చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించి బ్లీచింగ్ పౌడర్లు జల్లించినట్టు ఆయన తెలిపారు. పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి (డి ఎల్ పి ఓ) పి. ఎస్. కుమార్, మండల పంచాయతీ రాజ్ విస్తరణాధికారి (ఈ ఓ పి ఆర్ డి) వెంకట్రావు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు ఆదేశాల మేరకు అరకులోయ పట్టణంలోని అన్ని పురవీధుల్లో ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడమే కాకుండా చెత్తాచెదారాలను తొలగిస్తూ దోమలను నిర్మూలిస్తున్నట్టు పెదలబుడు మేజర్ పంచాయతీ కార్యనిర్వాహణాధికారి పి.రాజ్ కుమార్ చెప్పారు.

## విధులలో అలసత్వం వహించరాదు

### మన్యం జిల్లా యస్పి మాధవరెడ్డి



మక్కువ, జూలై 25, మేజర్‌న్యూస్: విధులలో అలసత్వం వహించరాదని జిల్లా యస్పి యస్ వి మాధవరెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్నీ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్పియఫ్, ఏపీయస్పి సిబ్బందికి కేటాయించిన విధులును సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. సమస్యలును సత్వరమే పరిష్కరించేలా బాధ్యతతో మెలగాలన్నారు. స్టేషన్లో ప్రధాన సమస్యలుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏయస్పై శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది వున్నారు.

## గోముఖీ నదికి వరద పోటు



మక్కువ, జూలై 25, మేజర్‌న్యూస్: నిన్నటి వరకు యెడ తెరపి లేని వర్షాలకు మండలపరిధిలోని శంబర గ్రామ సమీపంలోనున్న గోముఖీ రిజర్వాయర్లోకి పైనుంచి వస్తున్న వరద నీరుతో రిజర్వాయర్ నీటి మట్టం అమ్మాంతం పెరగడంతో గురువారం 300 క్యూసెక్కుల నీరును ఇరిగేషన్ అధికారులు దిగువకు విడిచిపెట్టారు. ముందస్తు చర్యగా నదీ పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలును అప్రమత్తం చేయడం జరిగిందని ఏఈ ప్రశాంత్ తెలిపారు. అంతే కాకుండా రిజర్వాయర్‌లో నీటి మట్టం పెరిగి నట్లయితే అదనపు క్యూసెక్కుల నీటిని క్రిందకు విడిచిపెట్టడం జరుగుతుందని అన్నారు.

## ఆయకట్టు దారులకు

### జలాశయం నీటిని విడిచిపెట్టేందుకు సన్నాహాలు



మక్కువ, జూలై 25, మేజర్‌న్యూస్: మండలపరిధిలోని ఆయకట్టు దారులకు ఖరీఫ్ సీజన్నుసరించి వెంగలరాయ సాగర్ జలాశయం నుండి నీటిని విడిచిపెట్టేందుకు సన్నాహక చర్యలు చేపడుతున్నట్లు మండల తెలుగుదేశం అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల్ నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓ వైపు జోరుగా వర్షాలు పడడంతో జలాశయంలో నీటి నిల్వలు పెరుగుతున్న నేపథ్యంలో దిగువకు కాలువలు ద్వారా నీటిని విడిచిపెట్టేందుకు ముహూర్తం కూడా ఖరారు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 31 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా విడుదల చేయ నిశ్చయించినట్లు తెలిపారు. ముందుగా ప్రాజెక్టు స్థితి గతులు, జలాశయంలో నీటి నిల్వలు, స్థల పరిశీలన నిమిత్తం జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజాన అప్పల నాయుడు సమక్షంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారపురెడ్డి సురేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుతో సాగు నీరు విడుదలకు కావాల్సిన ఏర్పాట్ల విషయమై చర్చించడం జరిగిదన్నారు. అనంతరం ఈ సాగు నీటి విడుదల కార్యక్రమానికి మండలంలోని అన్నీ పంచాయతీల రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అకాంక్షించారు ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని




రాంభద్రపురం, జూలై 25, మేజర్‌న్యూస్: మేజర్ న్యూస్ మండల కార్యదర్శి బలస. శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో గురువారం రాంభద్రాపురం కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ 15వేల కోట్లు కేటాయించినట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రపంచ బ్యాంకు దగ్గర అమరావతి నిర్మాణానికి అప్పు చేసేందుకు బడ్జెట్ అనుమతి ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులు, రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని రంగాలకు ప్రాధాన్యత తగ్గించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి, అమరావతి నిర్మాణానికి, రైల్వే జోన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, ఇపిఎఫ్ పెన్షన్ పెంపుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాల్గొన్నా వారు దుర్గారావు, చినరాజు, నాగరాజు, వెంకట్రావు పెదరాజ సోములు రామకృష్ణ.

## వర్షమునకు విద్యుత్తు స్తంభాలు



బాడంగి, జూలై 25, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుండి మండలంలో కురిసిన వానలకు 12 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని మండల విద్యుత్ అధికారి శ్రీనివాసరావు అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాడంగి నుండి చిన్న భీమవరం వెళ్లే తెంటు వాని చెరువు మీదుగా కోళ్ల ఫారంనకు వేసిన విద్యుత్ స్తంభాలు 7 నేలకొరిగాయని అదేవిధంగా ముగడ గ్రామ సమీపంలో రెండు బాడంగి గ్రామంలో 1 రామచంద్రపురం గ్రామంలో రెండు విద్యుత్తు స్తంభాలు డామేజు అవడంతో వాటి స్థానంలో 9.1 సైజులో పెద్ద పోల్స్ ను వేయడం జరిగిందని యుద్ధ ప్రాతిపదికంగా పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఆదర్శ పాఠశాల కేజీబీవీ

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



తెర్లాం, జూలై 25, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు చేతుల మీదుగా జరిగింది .గురువారం ఆదర్శ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి త్రినాధరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ పాఠశాల చదువుతున్న 195 మంది ఇంటర్ విద్యార్థులకు అదే విధంగా కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 69 మంది విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సర పుస్తకాలను అందించామని తెలిపారు. ఈ పుస్తకాలను ఆయా పాఠశాల ప్రిన్సిపాల్ వారికి అందించారు. కాగా వారికి నోటు పుస్తకాలు రెండో విడతగా వచ్చిన వెంటనే ఆయా విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారిని కళ్యాణి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి మంజూరు చేయండి

### - రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రిని కలసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

### - మంత్రి దృష్టికి మందుల కొరతను తీసుకోనివెళ్లిన ఎమ్మెల్యే మామిడి



కొత్తూరు, జులై 25, మేజర్‌న్యూస్: పాతపట్నం నియోజకవర్గం లో సమస్యలు సాధన కోసం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చర్యలు చేపట్టారు. శాసన సభ సమావేశాల్లో భాగంగా మంత్రులను కలుస్తూ సమస్యలు పరిష్కరించాలని వరుసగా మంత్రులను కలుస్తూ వినతి పత్రాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తూరు మండలంలో సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి మంజూరు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నుసచివాలయం లో ఎమ్మెల్యే గోవిందరావు కలసి వినతిపత్రం అందజేశారు. గతంలో కొత్తూరులో మంజూరై పాలకొండ కు తరలించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ని యధావిధిగా కొత్తూరు కు తరలించే టట్లు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గోవిందరావుమంత్రి సత్యాకుమార్ యాదవ్ ను కోరారు. పాతపట్నం నియోజకవర్గం లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో మందులు, వైద్య పరికరాలు , వైద్యులు కొరత ఉందని, తక్షణంకొరత లేకుండా చూడాలని మంత్రిని కోరారు. పాతపట్నం నియోజకవర్గం లో వైద్య సేవలు మరింతవిస్తృత పరిచేందుకు యాభై పడకల పాతపట్నం సి హెచ్ సి ని వంద పడకల కు పెంచాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ఇచ్చిన వినతి పత్రం లో ఎమ్మెల్యే గోవిందరావు పేర్కొన్నారు. కొత్తూరు లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి మంజూరు చేస్తే పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం, సీతంపేట మండలం ఐదారు గిరిజన పంచాయితీలు కొత్తూరు, హిరమండలం మండలాల పరిధి లో గల 68 పంచాయితీ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు లభించే అవకాశాలు ఉన్నాయి.

## ఫిజియోథెరపీ సేవలు పునరుద్ధరణ




**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు పునరుద్ధించమని ప్రత్యేక ఉపాధ్యాయులు జగన్నాథ నాయుడు మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఇకపై ప్రతి సోమవారం భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గత 18 నెలలుగా కేంద్రానికి మంజూరైన విజయ తెరపిస్ట్ పోస్టు ఖాళీగా ఉంది. ప్రభుత్వందీనిని భర్తీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఫిజియోథెరపిస్ట్ లావణ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తలుపులు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగలిపాకలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం



**మాడుగుల, జూలై 25, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం పొంగలిపాక గ్రామంలో గురువారం పంచాయతీ సెక్రటరీ పద్మ, సర్పంచు నాయన సత్యనారాయణ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉందూరు దేముడు, ఉప సర్పంచ్ ఉందూరు భాస్కరరావు, జనసేన సభ్యులు కుమార్, నాగు ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి రోడ్డు, గ్రామంలో గల రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి తుప్పలు తొలగించారు. అనంతరం మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు బోర్లు కొళాయిలు వద్ద పారిశుధ్య నిర్వహణ చేపట్టారు. వర్షాకాలంలో వస్తున్న వ్యాధుల్ని దృష్టిలో పెట్టుకుని, క్రిమి కీటకాలు వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా అంటువ్యాధులు రాకుండా ఉండే నిమిత్తం ప్రతి ఇంటి నుంచి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, సచివాలయం సిబ్బందితో పాటు మల్లు నాయుడు, సత్తిబాబు, ఇరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో గిరిజన గ్రామాలు



**అరకులోయ, జూలై 25, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పలు గిరిజన గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గిరిజన గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షాలతో పాటు పెనుగాలులు బీభత్సం సృష్టించడంతో వృక్షాలు, చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్రంగా ఆటంకం ఏర్పడింది. మండల పరిధిలోని చొంపి, బస్కీచంపగుడ, శరభగుడ,మాడగడ, కంఠబాంసుగుడ తదితర గ్రామాల్లో ఈదురు గాలుల కారణంగా చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలపై పడడంతో కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గిరిజనులు కొన్ని రోజులు సెల్ లైట్లు, కొవ్వొత్తుల వెలుగులో గడిపారు. మరికొన్ని గ్రామాల్లోని గిరిజనులు చిమ్మ చీకట్లో కాలాన్ని వెల్లదీశారు. అనేక గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నట్టు విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందడంతో జోరు వానను సైతం లెక్కచేయకుండా సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన గ్రామాలకు తరలి వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మిగిలిన గ్రామాలలో కరెంటు సరఫరా చేసే పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు. ఏది ఏమైనప్పటికీ అల్పపీడన ద్రోణి ప్రభావంతో నాలుగు రోజులపాటు గిరిజన గ్రామాలు అంధకారంలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన కూటమి నాయకులు



**పాతపట్నం, జూలై 25, మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రా రాజధాని అభివృద్ధికి 15 వేల కోట్లు, అలాగే ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు స్టీల్ ప్లాంట్ కి అదనపు నిధులు 620 కోట్లు రూపాయలు కేటాయించినందుకు పోలవరం ప్రాజెక్టు పూర్తి బాధ్యత, వెనకబడిన జిల్లాలకు సహకారం ఇలా ఎన్నో మరెన్నో నిధులను ఆంధ్ర రాష్ట్రానికి కేటాయించి నందుకు పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ. ఈరోజు పాతపట్నం నియోజకవర్గ హెడ్ క్వార్టర్ లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం జరిపిన ఎన్ డి ఏ కూటమీ నాయకులు మరియు కార్యకర్తలు.

## సమస్యలు పరిష్కారానికి గ్రామ సందర్శనం



**రామభద్రపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పరిష్కారానికి గ్రామ సందర్శన వినియోగించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు సూచించారు మండల పరిధిలో ఇట్ల మామిడిపల్లి గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ సమస్యలు కూడా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు ప్రజల కూడా సమాజాభివృద్ధిలో భాగస్యం కావాలని ఆయన సూచించారు ముఖ్యంగా అపరిశు ధ్యం నిర్మాణంలో అందరూ భాగస్వామ్ కావాలని అన్నారు రోడ్లు పైన ఆవులు ఎద్దులు కట్టడం వలన ఆ పరిసరాల్లో ఉన్న ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని కల్లాల వద్ద ఆవులను పట్టుకోవాలని సూచించారు రోడ్లు పైన చెత్తాచెదారం మలవిసర్జన చేపడుతున్నారని వీటిని నిరోధించవలసిన బాధ్యత మనందరిపై అన్నారు అనంతరం యుపి స్కూల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు వివిధ సభ్యులకు పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాల రికార్డులను తనిఖీ నిర్వహించారు మధ్యాహ్న భోజన పథకం పదార్థాలను రుచిచూశారు పాఠశాల వాతావరణం పిల్లల హాజరును తదితర వాటిపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు వేడినీరు తాగాలని సూచించారు గ్రామంలో వివిధ సమస్యలపై సర్పంచ్ ప్రతినిధి లంక పైడ్రాజు టిడిపి అధ్యక్షులు కరణం విజయభాస్కరరావు అధికారులు దృష్టికి తెచ్చారు ముఖ్యంగా పాఠశాలకు ఆటస్థలం లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అంగన్వాడి అద్ది భవనాల్లో ఉండడంతో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆకుల సులోచన రాణి ఎంపీడీవో ఈశ్వరమ్మ మండల విద్యాశాఖ అధికారి ఆమెటి తిరుమల ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గని వాడలో గ్రామ సందర్శన పాల్గొన్న నోడెల్ అధికారి



**లక్కవరపుకోట, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలంలోని గనివాడ గ్రామంలో గురువారం గ్రామ సందర్శన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా విద్యాశాఖాదికారి ఎన్ ప్రేమ్ కుమార్ ,ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, ఎమ్మార్వో, ప్రసాద రావు ఎంపీడీఓ రూపేస్ , స్థానిక టిడిపి నాయకులు,ఎంఈఓ, ఏఈ ఎలక్ట్రికల్, ఏఈ, ఇరిగేషన్ ఏ ఈ, ఏపీఎం, ఏపీవో, పీహెచ్ సి డాక్టర్, వెటర్నరీ డాక్టర్, స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ, ఎక్స్ ఎం పి టి సి, తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి పాఠశాలను అంగన్వాడీని సందర్శించి స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసారు ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు గ్రామం లో మురుగునీటి కాల్వల మరామత్తు చేపట్టాలని పాడై పోయిన విద్యుత్ స్తంబాలని మార్చాలని యాత పేట లో స్పీడ్ బ్రేకర్ ఎత్తు గా వుండటము వలన వర్షపు నీరు పోవడం లేదని తెలుపగ అక్కడి కక్కడ సరి చేసారు చెరువు గట్టు పైచెత్త ను తొలగించాలని ఎం పీ ఈ పీ స్కూల్ లో వర్షపు నీరు నిల్వ కాకుండా చూడాలని కౌలు రైతులకు రుణాలు అందడం లేదని చెప్పగా వెంటనే వి ఆర్ ఓ కి సమస్య పరిష్కరించాలని నోడెల్ అధికారి ఆదేశించారు ఇలా ఏడు రకాల సమస్యలు ప్రజలు తెలిపారు అలాగే నిడిగట్టు లో కూడా గ్రామసందర్శ నిర్వహించారు ఈ గ్రామ సందర్శన ద్వారా గ్రామాలలో పారి శుధ్యము ఇతర ప్రదాన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటునట్లు నోడెల్ అధికారి తెలిపారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న బోజనము అధికారులు చేసారు

## గ్రామాల్లో సమస్యలను పరిస్కారానికే గ్రామసందర్శన

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్

**వంగర, జూలై 25, మేజర్‌న్యూస్:** గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిస్కారినికే గ్రామసందర్శన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్,మండల ప్రత్యేకాధికారి జిల్లా బిసీవెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్ తెలియజేశారు. గురువారం వంగర మండలంలోని ఓనె అగ్రహారం గ్రామంలో జరిగిన గ్రామ సందర్శనకార్యక్రమంలో పాల్గొన్నారు.మండల స్థాయి అధికారులు తోహాజరైన ఈ గ్రామ సందర్శన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు గ్రామ సందర్శన కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు.గ్రామాల్లో ప్రజల,రైతుల తదితరగ్రామాల్లో ప్రజలకు అవసరమైన ముఖ్యఅవసరాలకు అనుగుణంగా సమస్యలను పరిస్కరిస్తామని ప్రజలకు వివరించారు. మీద్వారా వచ్చిన వినతులను బట్టి మండలపరిధిలో రిస్కారమైనసమస్యలజిను మండల పరిధిలోనే పరిష్కరిస్తారని, అక్కడ పరిస్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో మేము పరిష్కార చర్యలు తీసుకో నున్నట్లు తెలిపారు.ఈ సందర్శన కార్యక్రమం నకు హాజరైన ఆ గ్రామ సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాస రావు, మాజీసరంచ్ సూర్యనారాయణ తదితర గ్రామ పెద్దలు, ప్రజలు ఇచ్చినవినతులను స్వీకరించారు.ఇందులో ముఖ్యంగా గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్ లేదనిదీంతో చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని,గ్రామంలో రైతుల పంటపొలాలు తంపర వల్ల ముంపునకు గురయ్యాయని,తంపర నుండి నీరు బయటకు పోయేందుకు నాగావళి నదివరకూ ఉన్నటువంటి కాల్వ పూర్తిగా పూడుకు పోవటం వల్లనేనీరు బయటకు వెళ్ళే మార్గం లేకపోవటం వల్ల ప్రస్తుతం తంపరముంపుల్లోనే ప్రస్తుతం పంటపొలాలున్నాయని వినతులు మాజీ సర్పంచ్ ఆవు సూర్యనారాయణ అందజేశారు.అంతే కాకుండా మెట్టమగ్గూరు నుంచిఓనె అగ్రహారం మీదుగా బిటివాడ ఓడ రేవు వరకూ ఉన్నటువంటి గ్రావిల్ రోడ్డు పూర్తిగా గత వారం దినాలుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా గోతులుతో తయారైందని, అంతే కాకుండా మా ఓనె అగ్రహారం గ్రామం నుండి మురుగు నీరు బయటకు పోయేందుకు కాల్వలు సక్రమంగా లేక నీరుగ్రామంలో నిల్వఉండి పోతుందన్న సమస్యలనుఆయన జేసీ, ప్రత్యేకాదికారి దృష్టిలో వినతులు రూపంలో అందజేశారు.నాడు నేడు పనులు చేసిన వాటికి ఐదు లక్షలరూపాయలు బిల్లు కాలేదని నిర్వాహకులుమజ్జి శ్రీనివాస రావు ఆయన కు ఫిర్యాదు చేశారు.దీనికి స్కూల్ హెచ్ ఎం టి.కల్యాణిను ఈ బిల్లు చెల్లించలేదా నని జేసీ కార్తీక్ ప్రశ్నించారు. 2 లక్షలు చెల్లించామని ఆమెవివరించారు. అనంతరం జేసీకార్తీక్‌కిచెన్ షెడ్ ఉందా! నని ఆయన హెచ్ ఎంను.ప్రశ్నించారు. లేదని ఆమెవివరించారు.అనంతరం విద్యార్థులకు పెడుతున్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులలో విద్యానా న్యతను పరిశీలించారు. ఉపా ధ్యాయులు



మరింత కష్టపడి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అనిడిపార్ట్ మెంట్లు అధికారులను ఆయా శాఖలకుసంబంధించి పలు ప్రశ్నలు వేశారు. మండలంలో వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, కలరా , ఇంకా ఏమైనా వైరల్ ఇన్ఫెక్షన్ లు ఉన్నాయానని డాక్టర్ జ్యోతిని ఆయన ప్రశ్నించారు. అన్ని రకాల మందులున్నాయా తదితరవాటిని అడిగి తెలుసుకొన్నా జిరు. ఎటువంటి జ్వరాలు లేవని,మందులు కొరతలేదని ఆమె వివరించారు. ఇక్కడ ఎక్కువగా యే పంటలు వేస్తారని జేసీ ఏఓ కన్నబాబు ను ప్రశ్నించగా వరి 70 శాతం ,హార్టీకల్చర్, పామాయిల్, మామిడి, జీడి పంటలు వేస్తారన్నారు. పామాయిల్ సాగుకు సబ్సిడీ ఇవ్వ లేదని రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. తంపర కాల్వ పనులు ఎం జీ ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులుతో చేయాలని ఏపీఓ ఎం సత్యవతికి అదేశాలు జారీ చేయగా, ఆ పనులతో సాధ్యం కాదని రైతులు జేసికి వివరించారు.అదేవిదంగా నిర్మించిన ఇళ్లకుబిల్లులు చెల్లించలేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు.దీనికి హౌసింగ్ అధికారులకు బిల్లులు చెల్లించాలని అదేశాలు జారీ చేశారు.గిరిజనులమైన మేము పేదలం 4 వేలు,5 వేలు గా విద్యుత్ బిల్లులబకాయిలు చెల్లించ లేమని ఆ గ్రామ గిరిజనమహిళలు ఆయన కు మొర పెట్టుకున్నారు.దీనికి ఆయన సంబంధిత అధికారులను ఈ విషయమై ప్రశ్నించారు. అనంతరం ఆయన అంగన్వాడీ, ఎఫ్పిషాపు,పీ హెచ్ సీ,వెల్ నెస్ సెంటర్,రైతు సేవా కేంద్రాలనుహాస్టల్ తదితరవాటి ని పరిశీలించాలని స్పెషలాఫీసర్ సందీప్ కుమార్ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ సాల్మన్ రాజు,డాక్టర్ ఎస్.జ్యోతి,తహశీల్దార్ చిరంజీవి పడాల్, సీ హెచ్ ఓ రామారావు, ఏంఇఓ ప్రవీణ్ కుమార్,ఏపిఓ ఎం సత్యవతి, ఏ పీ ఎం. ఎం.చక్ర పాణి, ఎంపీడీవో సూపరింటెండెంట్ త్రినాధరావు,పంచాయతీరాజ్ జెఇ ఆనంద్ తదితర ఇంజనీరింగ్ అధికారులు అన్ని శాఖల అధికారులు,టీడీపీ ఎస్సీ సెల్ నియోజక వర్గ అధ్యక్షులు మజ్జిగణపతి,గ్రామ సర్పంచ్‌ప్రతినిధి కె.శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్‌ఆవు సూర్యనారాయణ, సంగాం మాజీ సర్పంచ్ ప్రతినిధి గేదెల రామకృష్ణ, కె.లక్ష్మణ, మజ్జి శ్రీనివసారావు, వి. కృష్ణ , అప్పడుతదితర గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సరుకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరపాలి

### ప్రతి దుకాణంలో ధరల పట్టిక పెట్టాలి



**కోటబొమ్మాళి, జులై 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కందిపప్పు, బియ్యం దుకాణాల్లో విక్రయించాలని, అలాగే నాణ్యత లోపించిన, అధిక ధరలకు విక్రయాలు జరిపిన చర్యలు తీవ్రంగా ఉంటాయని జిల్లా సివిల్ సప్లై అధికారి బి. శాంతిశ్రీ అన్నారు. గురువారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ కె. రాముతో కలిసి కోటబొమ్మాళిలో గల పలు కిరాణా షాపులు. సూపర్ మార్కెట్లో కందిపప్పు, బియ్యంలలో నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిపప్పు ప్రభుత్వము నిర్ణయించిన రూ.151లు నుండి 160 రూపాయలకే విక్రయాలు జరపాలని, అలాగే సోనా మసూరి బియ్యం 49 రూపాయల నుండి 55 రూపాయలకు. బిపిటి 48 రూపాయల నుండి 52 రూపాయలకే విక్రయలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ విక్రయాలు సంబంధించి ధరలు వివరాలు వినియోగదారుడికి తెలిసే విధంగాప్రతి దుకాణంలోనూ ధరలు పట్టిక కచ్చితంగా ఫ్లెక్సీ రూపంలో దుకాణం ముందు ఏర్పాటు చేయాలని వివరించారు. అంతేకాకుండా పలు రైస్ మిల్లుల్లో బియ్యం నిల్వలను పరిశీలించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారదా

### -అస్తవ్యస్తంగా బోరుబద్ర ఆసుపత్రి -జాడ లేని లక్కివలస ఎంల్ హెచ్ పి -ఆరోగ్య మిత్ర ఎక్కేసిన వైద్యాధికారిణి



**సంతబొమ్మాళి, జులై 25, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందేందుకు రూ. కోట్లతో అన్ని వసతులు కల్పిస్తున్నామని ఇటు పాలకులు అటు అధికారులు గొప్పలు చెబుతున్నారు. అయితే మండలంలో బోరుభద్ర ఆసుపత్రి పనితీరు చూస్తే ఇక్కడ అందుకు భిన్నంగా ఉంది. బోరుబద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడ చూసినా మందులు అస్తవ్యస్తంగా పడి ఉన్నాయి. బాత్రూములలో పీపీ కిట్లు చెత్త కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. రోగులకు ఇవ్వాల్సిన మందులు ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలుగా పడి ఉండడంతో ఇస్తున్న మందులు కాలం చెల్లినవా మంచివా అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆసుపత్రిలో ఏఎన్ఎం లకు, వైద్య సిబ్బందికి ఆదర్శంగా నిలవాల్సిన వైద్యాధికారిణి ఆరోగ్య మిత్ర కౌంటర్ పై కూర్చునే విధానమే విద్యాధికారిణి పనితీరుకు అద్దం పడుతోంది. అలాగే లక్కివలస విలేజ్ క్లినిక్ హెల్త్ సెంటర్ లో ఉండాల్సిన ఎంఎల్ హెచ్ పి రెండు నెలలుగా జాడ లేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. లక్కివలస విలేజ్ హెల్త్ క్లినిక్ లో కొన్ని సందర్భాల్లో వైద్య సేవలు అందక పలువురు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లో కొన్ని సందర్భాల్లో ఏఎన్ఎంలు ఆశలు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై బోరుభద్ర వైద్యాధికారి డాక్టర్ అవినీ కి వివరణ కోరగా లక్కివలస ఎమ్ ఎల్ హెచ్ పి లాస్ ఆఫ్ పే లో సెలవులు తీసుకున్నారని తెలిపారు. బోరుభద్ర ఆసుపత్రి డాక్టర్ రెడ్డిస్ కంపెనీ ఆధ్వర్యంలో నాడు నేడు పనులు అవుతున్నాయని, పూర్తయిన వెంటనే అన్ని గదులు వినియోగంలోకి వస్తాయన్నారు.

## కార్గిల్ వీరజవాన్‌లకు నివాళులు



**కోటబొమ్మాళి, జులై 25, మేజర్‌న్యూస్:** జూల్కై 26,1999 కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరుల్కెన వీరజవాన్‌లకు మద్దతుగా గురువారం రైతుబజారు నుంచి ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు పార్కువరకు మాజీ సైనికాధికారి మెట్ట మన్మధరావు ఆధ్వర్యంలో జై జవాన్ జై భారత్ మాతాకి జై అంటూ పలువురు మాజీ సైనికులు, గ్రామపెద్దలులతో కాగడాల (కొవ్వొత్తుల) ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికాధికారి మన్మధరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ఎంతో మంది సైనికులు దేశం కోసం ప్రాణాలు అర్పించారని, అలాంటి వారికి మద్దతుగా ఈ దినం నివాలులర్పించాల్సిన భాద్యత మనపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అద్యక్షుడు మెట్ట తిరుమలరావు, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ శ్రీకాకుళం జిల్లా సెక్రెటరీ తంగుడు మణికంఠ ఉపాధ్యాయులు సనపల కరుణ్‌కుమార్, మాజీ సైనికులు యస్ .యన్ మూర్తి సనపల కరుణాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామసందర్శనలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీచేసిన నోడలాధికారి



**తెర్లాం, జులై 25, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గంగన్నపాడు గ్రామంలో గురువారం జరిగిన అంగన్వాడీ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి బి.టి.రామారావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు పట్టి తల్లులు గర్భిణీలు బాలింతలు కు అందిస్తున్న పోషణాభియాన్ ఎత్తులు బరువులు తదితర అంశాలపై ఆరా తీశారు. అలాగే పాఠశాలలకు వెళ్ళి ఎం.డి.ఎం పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పురవీధుల్లో తిరిగి పారిశుధ్య పనులు పచ్చదనం పరిశుభ్రత వాటి పైన దృష్టి పెట్టి సంబధిత అధికారుల ను పిలిచి అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామ సమస్యల పైన ప్రజల తో మమేకమై పలు సమస్యలకు పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. కార్య క్రమంలో ఆయనతో పాటు ఎం.డి.వి. ఓ.బి. మధుసూదన రావు హెచ్ డి టి గాడి భాస్కర రావు ఎం. ఈ.టు అర్.పాపారావు. మండల స్థాయి అధికారులు అ న ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కోసం అమలు చేస్తున్న చట్టాలును ఉపయోగించుకోండి



**రావికమతం, జూలై 25, మేజర్‌న్యూస్:** మహిళల రక్షణ కోసం భారత ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియోగ పరుచుకోవాలని కవ్వగుంట అంగన్వాడి టీచర్ జి వెంకటలక్ష్మి తెలిపారు. మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలు, బాలింతలు కిషోర్ బాలికలకు, మహిళల కోసం అమలు చేస్తున్న గృహహింస,పోక్సో, వరకట్న నిషేధం, బాల్య వివాహాల నిషేధం తదితర చట్టాలు పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పసి పిల్లలపై సైతం లైంగిక దాడులు జరుగుతున్నందున పాఠశాలలు, కాన్వెంట్లు కాలేజీలకు, పంపుతున్న బాలలు,యువతులు రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలకు ప్రాధాన్యత



**రామభద్రపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రశావాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాటు స్థానిక పిహెచ్ వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్ శిరీష తెలిపారు గురువారం ఆసుపత్రిలో చేరిన వివిధ గ్రామాలకు చెందిన గర్భిణీలు నూకమ్మ గౌరీశ్వరి దీప్తులకు ప్రసావాలు చేయించారు ఇటీవల పిహెచ్ఈ లో ప్రశావాలు బాగా తగ్గుముఖం పట్టాయని ఆసుపత్రి ప్రసవాలుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులైన వారు ఇలా ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో వస్తున్నారని తెలిపారు ఇక్కడ ప్రశావాలు చేసుకున్న వారికి నగదు పారితోషకం బిడ్డ జనన నమోదు పత్రం ఉచిత వ్యాధి నిరోధిక టీకాలు తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ లో ఇంటి వద్దకే చేర్చడం ఉంటాయని తెలిపారు అలాగే క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు సిహెచ్ సిబ్బంది గర్భం దాల్చిన నుంచి సుఖ ప్రసవాంజరిగే వరకు అవగాహన కల్పిస్తారని తెలిపారు స్టాఫ్ నర్స్ ఆదిలక్ష్మి అప్పలకొండ హెల్త్ సూపర్వైజర్ నడిమింటి వాసుదేవరావు సిబ్బంది పాల్గొన్నారు.

## 27న ఐటిఐలో సీట్ల భర్తీకి కౌన్సిలింగ్

**అరకులోయ, జూలై 25, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్ ఐ టి ఐ)లో వివిధ ట్రెడ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 27వ తేదీ శనివారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు ఆ శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రాంగణంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ మొదటి విడత కౌన్సిలింగ్ లో భర్తీ కానీ సీట్లను ఈనెల 27వ తేదీన నిర్వహించే కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తామన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండో విడత కింద నిర్వహించే కౌన్సిలింగ్ ప్రక్రియ అరకులోయ ఆర్ ఐ టి ఐ లో జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పత్రాలు వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన కోరారు. జనరల్ కోటా సీట్లు భర్తీ అయిన తర్వాత ఐ ఎం సి కోటాలో ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఐ ఎం సి కోటాకు చెందిన సీట్లో చేరదలచిన ఎస్టీ అభ్యర్థులు 7వేల రూపాయలు, ఇతర అభ్యర్థులు పదివేల రూపాయలు చొప్పున వెంటనే చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలని స్థానిక ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు చెప్పారు.

## జ్యోతి బాలికల పాఠశాలను సందర్శించిన డీ ఈ ఓ



**లక్కవరపుకోట, జూలై 25, మేజర్‌న్యూస్:** మండలం లోని జమ్మదేవి పేటలో గల మహాత్మాజ్యోతి బా పూలె బి సి బాలికల గురుకుల పాఠశాలను జిల్లా విద్యా శాఖాదికారి ఎన్ ప్రేమ్ కుమార్ గురువారం సందర్శించారు శిక్షా సప్తాహ్ లో భాగంగా 4 వ రోజు విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు 90 రకాల ప్రయాగాలకు అనువుగా వున్న సాధనాలతో నిండిన సైన్స్ ల్యాబ్ ని డిజిటల్ లైబ్రరీని రీడింగ్ వాల్ ని పరిశీలించి ఉపాధ్యాయ్నులు వీటిని వినియోగించుకుని విద్యార్థులకు రీడింగ్ మెళుకువులు పెంచుకునే లా ప్రయత్నించాలని సూచించినట్లు ఎచ్ ఎం యూ విజయకుమార్ పాత్రో తెలిపారు స్టాఫ్ విద్యార్థుల పట్ల చూపిస్తున్న శ్రద్ధను ఈ సందర్భంగా డీ ఈ ఓ ప్రసంసించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు కూర్మారావు శ్రీనివాస రావులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం

### సిపిఎం నాయకులు




**బొబ్బిలి, జూలై 25, మేజర్‌న్యూస్:** కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో గురువారం టిఆర్ కాలనీ వద్ద రాస్తారోకో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రూ 15వేల కోట్లు కేటాయించినట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ప్రపంచ బ్యాంకు దగ్గర అమరావతి నిర్మాణానికి అప్పు చేసేందుకు బడ్జెట్ అనుమతి ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులు, రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని రంగాలకు ప్రాధాన్యత తగ్గించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి, అమరావతి నిర్మాణానికి, రైల్వే జోన్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, ఇపిఎఫ్ పెన్షన్ పెంపుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్ ఐ మండల కార్యదర్శి మణికుమార్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు వి.శేషగిరిరావు, భుజంగ, పి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి హాస్టల్ పరిశీలించిన లోతుగెడ్డ



**కొత్తూరు, జులై 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అనుబంధ కెజిబివి ఫోర్త్ టైపు హాస్టల్ ను మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాఠశాల హెచ్ యం వై గోవిందరావు గురువారం సంయుక్తం గా పరిశీలించారు. పాఠశాల అనుబంధ హాస్టల్ పోర్త్‌టైపు హాస్టల్ ప్రారంభించాలని యస్ పి డి( సమగ్ర శిక్షణ ) ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యం లో ఇంజనీరింగు అధికార్లు హాస్టల్ భవనాలను పరి సీలించారు. చిన్న చిన్న మారామత్తులు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై గోవిందరావు,జె ఇ బుచ్చిబాబు,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ వార్డెన్ ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.